
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 15, జనవరి 2024 16 పేజీలు

# సరదాల సంక్రాంతి



2 లో..

- పరుచుకున్న ముగ్గులు
- కొలువుదీరిన గొబ్బెమ్మలు
- నింగికెగిరిన పతంగులు
- ఘుమఘుమ లాడుతున్న పిండి వంటలు
- ఘనంగా భోగి.. నేడు సంక్రాంతి..రేపు కనుము
- పండుగా సందడి షురూ

ప్రభాతవార్త,నల్లగొండ : సకల శుభాలను ఇచ్చే సంక్రాంతి పండుగ సందడిని నింపుకున్నది. ఇళ్ల ముంగిళ్ల ఎదుట రంగు రంగు రంగవల్లులు కొలువు పరుచుకున్నాయి. ఆ ముగ్గుల మధ్య కొబ్బెమ్మలు కొలువు దీరాయి. పిండి పంటలు ఘుభాలించాయి. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు నింగికెరిగిన పంతంగులు, కొత్త అల్లుళ్ల రాకతో తెలుగు లోగిలన్నీ సంక్రాంతి శోభ సంతరించుకున్నాయి. పల్లెలు పట్టణాలు సంక్రాంతి సంబురాలతో ఊగిపోతున్నాయి, ఆదివారం భోగి పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు భోగి మంటలతో చలికాచుకున్నారు. ఇళ్ల ఎదుట మహిళలు అందమైన ముగ్గులు వేశారు. చిన్నారుల తలపై రేగి పండ్లు, చిల్లర నాణాలతో పోసి దీవించారు.



2లో...

## వైభవోపేతంగా గోదాదేవి కళ్యాణం

- కన్నులవిందుగా తిలకించిన భక్తులు
- అంబరాన్నంటిన భోగి సంబరాలు
- భోగి మంటలతో సందడి
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్



## సంక్రాంతి వేడుకలకు కేరాఫ్ జానకిపురం



16లో...

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో వేడుకలు
- ముగ్గుల పోటీలు, పురుషుల కబడ్డీ, తాడు లాగుడు, కోలాటం
- రాత్రిపూట సాంస్కృతిక డ్యాన్స్ కార్యక్రమాలు, బహుమతులు ప్రధానం
- పల్లె సంస్కృతి కళ్ళకు కట్టినట్లు వేడుకలు
- గ్రామమంతా ఏకతాటిపైకి వచ్చి సంబరాలు



16లో...

## వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

**రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : తమ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి పండుగ సంక్రాంతి కనుక రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు.

# వైభవోపేతంగా గోదాదేవి కళ్యాణం

ప్రభాతవార్త, సూర్యాపేట

ధనుర్మాసంలో భాగంగా ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గోదాదేవి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వైష్ణవ ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. ఒక రోజు ముందుగానే ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లలు, పెద్దలు వేడుకల్లో పాల్గొని గోదాదేవి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. గోదాదేవి రంగనాయకస్వామి వివాహ ప్రాధాన్యతను భక్తులకు తెలియజేశారు. ప్రతి ఏటా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న గోదాదేవి కళ్యాణానికి ఈసారి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కావడం విశేషం. గోదాదేవి కళ్యాణంతో ధనురా ్మస వేడకలు ముగిశాయి. రోజుకొక పాశురాన్ని వైష్ణవ ఆలయాల్లో ఆలపిస్తూ ధనుర్మాస వేడుకలను నిర్వహిసు ్తన్న సంగతి తెలిసిందే. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల్లో నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, పండ్లు, స్వీట్లు, మంగళహారతులను సమర్పించారు. కళ్యాణం ముగిసేంత వరకు భక్తులు తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించిన అనంతరం ఇళ్లకు చేరుకున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెరువు శ్రీ స్వయంభు శంభులిగేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలంటూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన భోగి వేడుకల్లో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, ఎఐసిసి నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్‌లు వేడుకల్లో పాల్గొన్నారు. గోదాదేవి కళ్యాణంలో సైతం పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు చల్లా లక్ష్మయ్య ఆధ్వర్యంలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ వెంకటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి, రాధాకృష్ణ దేవాలయాల్లో జరిగిన గోదాదేవి కళ్యాణంలో ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. స్వామి వారికి పుష్పమాలలతో అలంకరించారు. కంకణాలు కట్టి వేద మంత్రాలతో శాస్రోక్తంగా కళ్యాణాన్ని ఎంతో నిష్టతో నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. శాసనసభు ్యలు జగదీశ్వర్‌రెడ్డి పిల్లలకు పతంగులను పంపిణీ చేశారు. భోగి మంటలతో సందడి చేశారు. జిల్లా కేంద్రంలోని పలు వీధుల్లో భోగి మంటలు వేసి గాలి పటాలను ఎగురవేస్తూ సందడి చేయడం కనిపించింది. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు సంతోషంతో జరుపుకోవాలని ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి, మాజీ మం త్రి దామోదర్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, అధ్యక్షులు చల్లా లక్ష్మయ్య అన్నారు. వాకిళ్ల ముందు రంగు రంగుల రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు చూసేవారిని ఆకట్టుకున్నాయి. దానాలు చేశారు. పిండి వంటలు తయారు చేసుకుని కుటుంబ సభ్యులు, బంధువుల నడుమ ఆనందోత్సాహాలతో భోగి పండుగను జరుపుకున్నారు. సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడం, కళాత్మకత ఉట్టిపడడం కనిపించింది. ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలు, సిరిసంపదలతో తులతూగాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు కలిసి మెలిసి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కోడి ప ందేలు నిర్వహించవద ్దని ఆదేశించారు. ఈ విషయంలో ప్రత్యేక నిఘా ఉంచారు. గ్రామాల్లో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించాలనుకునే వారు అనుమతులు తీసుకుని ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. యువత ఆదర్శంగా ఉండాలని, ప్రయాణ సమయాల్లో జాగ్రత్తలు పాటించాలని, అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేసి పోలీస్ సేవలు ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అదే విధంగా పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన గోదాదేవి కళ్యాణం సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ దంపతులు కూడా గోదాదేవి కళ్యాణ వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పిల్లలు పోటీలు పడి గాలిపటాలను ఎగురవేశారు. అదే విధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో సైతం గోదాదేవి కళ్యాణ వేడుకలు, భోగి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. భక్తులు పెద్ద ఎత్తున వైష్ణవ ఆలయాల్లో జరిగిన కళ్యాణ వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. నేడు సంక్రాంతి, రేపు కనుమ పండుగలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోనున్నారు.






# సరదాల సంక్రాంతి

(మొదటి పేజీ తరువాయి..)

సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇంటా తప్పకుండా సకినాలు, నువ్వుల లడ్డూలు, అప్పాలు, అరిసెల లాంటివి చేస్తారు. నోట్లో వేసుకుంటే కరిగిపోయే ఈ పండి వంటలను ఆరగించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

### సొంతూళ్లకు పయనం

ఉద్యోగాలు, చదువులు, వ్యాపారుల రీత్యా పల్లెల నుంచి పట్నాలు స్థిరపడ్డవారంతా ఈ పండక్కి తమ సొంతూళ్లకు తప్పకుండా వస్తారు. నిత్యం హడావుడిగా ఏంటే జీవితంలో సంక్రాంతి పండుగ కాస్త ఉల్లాసాన్ని ఇస్తుంది.

### నేడే సంక్రాంతి

సాంప్రదాయానికి అర్థం చెప్పే పండుగ..తెలుగు వారికి పెద్ద పండుగ..ఎక్కడున్నా అందరూ ఒక్క చోటికి చేరి చేసుకునే పండుగా సంక్రాంతి.. సంక్రాంతి పండుగ సందడిని తేస్తూ అంబరాన్నంటే విధంగా సంబరాలు చేసుకోమని చెప్పే పండుగ సంక్రాంతి. గాలి పటాలతో కేరింతలు కొడుతూ సందడి చేసి పల్లెలు.. నోరూరించే కమ్మని అరిసెలు, అప్పాలు చేస్లే అమ్మలు,, రంగు రంగుల ముగ్గులు వేస్తు గోబ్బెమ్మలను పెట్టి ఆడిపాడే ఇడపడుచులు, దాన్యపు రాశులతో తమ పంట పండిందని సంతోషించే రైతులు..ఇలా మన సంక్రాంతి పండగ గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే. మూడు రోజుల పాటు ముచ్చటగా సందడిగా జరుపుకునే పండుగ..తీపితో మొదలై అన్ని రకాల పంటలు చేసుకుంటారు. పిండి వంటలకు ప్రత్యేకత సంక్రాంతి. పితృదేవతలను తలచుకున్న రోజు కావడంతో ఈ రోజు పండుగ సందడిగా పండుగ చేసుకుంటారు.

### మూడో రోజు కనుమ..

సంక్రాంతి పర్వదినం మూడో రోజు కనుమ పండుగ నిర్వహిస్తారు. ఈ రోజు పశువులను పూజించడం ఈ పండుగ ప్రధాన ఉద్దేశం. తెలుగు వారు పంట తర్వాత గోవులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. అందుకే గోవులను పూజించుకోవడం ద్వారా వారికి క్షేమం కలుగుతుందని నమ్మకం.

## జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

కొత్తగూడెం, జనవరి 14 – ప్రభాతవార్త:

జిల్లా ప్రజలకు రాష్ట ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలు, భోగభాగ్యాలతో, సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆనందంగా జీవించాలని చెప్పారు. వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధిని సాధించాలని వారు ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు

కొత్తగూడెం, జనవరి 14 – ప్రభాతవార్త:

జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు భోగభాగానయలతో, సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి ప్రతీ కుటుంబంలో నూతన కాంతులు నింపాలని, ప్రతీ ఇంటా భోగభాగ్యాలను నింపాలని, ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని చెప్పారు.

## అందరికి మకర సంక్రాంతి శుభాకాంక్షలు

భద్రాచలం ప్రభాతవార్త:

ఏజెన్సీ ఏరియాలలోని మండలాలు, గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఏజెన్సీ ఏరియా ఆదివాసీ గిరిజన కుటుంబాలకు, విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులకు, సిబ్బందికి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలు, భోగభాగ్యాలతో విలసిల్లాలని, పంటలు సమృద్ధిగా పండి రెట్టించిన ఉత్సాహంతో గిరిజన రైతులు పండుగలు జరుపుకోవడంతో, అద్భుతమైన, సంతోషమైన ప్రగతిని ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మకర సంక్రాంతి, కనుమ పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి, వారసత్వానికి ప్రతీకలని, సాంప్రదాయమైన సంక్రాంతి ఉత్సవాలు, అన్ని వర్గాల గిరిజన కుటుంబాల మధ్య బంధాన్ని పెంచుతాయని అన్నారు. ఇలాంటి శుభ సందర్భంలో ప్రేమ, వాత్సల్యం, స్నేహం, సహోదరత్వం వంటి ఆలోచనలు కలగాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఇంట భోగభాగ్యాలను నింపాలని ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.

# వయసొచ్చాక గెలలు ఫెయిలయ్యాయి

సత్తుపల్లి-ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం నారాయణపురం పామాయిల్ తోటల్లో ఆఫ్‌ప్లాంట్స్ కల్లోల నేపథ్యంలో ఆయిల్‌ఫెడ్ శాస్త్రవేత్తలు ఆదివారం అత్యవసరంగా పర్యటించారు. పుచ్చకాయల సోమిరెడ్డి గార్డెన్‌లో అధ్యయనం చేశారు. నాటిన 700 మొక్కల్లో ఏకంగా 500 కిపైగా ఆరేళ్ళ వయసొచ్చాక నపుంసక లక్షణాలు కనిపించడం, గుప్పెడు పామాయల్ పండ్లు కూడా లేకపోవడం వంటి అనర్థంతో నానా గందరగోళం ఏర్పడిన విషయం తెలిసిందే. కాగా తాజా శాస్త్రీయ ఎవాల్యూ్యషన్ వివరాలను సంబంధిత అధికారులు పత్రికలకు విడుదల చేశారు. అందులో వారి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి. ఓ 60 మొక్కలు ఎదుగుదల లోపంతో సదమతమవుతున్నాయి. ఇందులోనే కొన్ని మొక్కల్లో వయసొచ్చాక కూడా పామాయిల్ గెలలు రాకుండా జన్యుపర వైఫల్యం కనిపించింది. ఈ క్షేత్రం ఇంతకు మునుపు "వరిపొలం కాబట్టి" పొలం గట్లను చదును చేయకపోవడం కూడా అనర్థానికి కారణంగా కనిపిస్తున్నది. అంటే గట్టుపక్కన పడ్డ మొక్కలు ఎదుగుదల లేకుండా పోయాయన్నమాట. ఇంకొన్ని మొక్కలు మామిడితోటలో నాటినందున నీడబారి వాటి ఎదుగుదలకు విఘాతం ఏర్పడింది. "రంట్" అని పిలవబడే మొక్కలు నాలుగేళ్ళ వయసు నిండినా ఫలసాయం ఇవ్వకుండా ఎందుకూ పనికిరాకుండా పోయాయి. అలాంటివాటిని కూడా కొన్నింటిని గురి ్తంచాం. స్ప్రింక్లర్ల వల్ల నీరు మానులో చేరుకుని అక్కడ ఫంగస్ పేరుకుని కాండం కుళ్ళు తెగులయింది. అంతేకాదు పశువులు తోటంతా విచ్చలవిడిగా తిరగడం మూలంగా "కొమ్ముపురుగు" వినాశనం. ఈవిధంగా ఇందులో అంతా విషాదమే. ఒక్క మంచి మాటకూడా లేదు. జన్యులోపమున్న మొక్కలను తొలగించేస్తే.,ఫెడరేషన్ నర్సరీ మంచి మొక్కలు సమకూరుస్తుంది. తత్తిమా చెట్లు మంచి ఫలసాయాన్ని ఇవ్వడానికి శాస్త్రీయ మార్గాన్ని చూపిస్తాం. ఇది ఆ నిపుణులు తేల్చిన అంశాలు. స్థానిక రైతులు కూడా ఈయన వెంట పాల్గొన్నారు. ఇంతకీ స్థూలంగా వీరు చెప్పిందేమంటే "నపుంసకత్వం" వాస్తవమన్నారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో ఆఫ్‌ప్లాంట్స్ ఎందుకు వచ్చాయి ? అసలు ఏం జరిగింది ? ఇలా ఇంకెందరు బాధితులు వెలుగులోకి వస్తారు ? అనే అంశాలమీద కూడా ఆయిల్‌ఫెడ్ సంయమనంతో పరిశీలించాలి. ఇంత పెద్ద వ్యవస్థలో ఎక్కడో ఏదో లోపం జరుగకుండా ఉండదు. అది సహజం. అంతమాత్రాన నిజాయితీగా లోపాలను పోస్టుమార్టం చేసుకుంటే ఇందులో నామూషీ ఏమీ ఉండదు. ప్రతీమనిషీ ప్రతీరోజూ తన నిన్నటి నడతను సరిదిద్దుకుంటూ పోతుంటాడు. ఇది నిరంతర ప్రక్రియ. కాబట్టి సమస్యని సమస్యగా చూస్తూ సరిదిద్దుకోవడం ఫెడరేషన్ పెద్దరికంమీద ఆధారపడి ఉంటుంది. ఎదురవుతున్న సమస్యలనుంచి తప్పించుకునే వితండ వాద ప్రాక్టీసెస్ ఎవరికీ మంచిది కాదు.

## సృజనాత్మకతను వెలికి తీయడంలో క్రీడలు ఉపయోగపడతాయి



**చిట్యాల, జనవరి 14, ప్రభాతవార్త:**
సృజనాత్మకతను వెలికితీయడానికి కోసం క్రీడలు ఉపయోగపడుతాయని మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యులు జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, మేడి సుగుణమ్మ, బొడ్డు బాబురావు, కొంపెల్లి శ్రీవేణి, రమేష్, జిట్ట సురేష్, బోడ శ్రీను, శ్రీకాంత్, కవిత, యాదగిరి, ఇందిరా, ప్రియదర్శిని తదితరులు ఉన్నారు.

## ఘనంగా బోగి పండుగ



**చిట్యాల, జనవరి 14, ప్రభాతవార్త:**
చిట్యాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ కౌన్సిలర్ జడల పూలమ్మ చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం బోగి పండుగను సంతోష్ నగర్‌కాలనీ ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున రంగ రంగుల రంగవల్లులు వేసి, పాత వస్తువులతో బోగి మంటలు వేసి తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా గంగిరెద్దుల ఆల కోలాహలంగా పూజలు నిర్వహించి బోగి మంటలు కార్యక్రమం నిర్వహించారు. చెరుకుపల్లి శ్రీశైలం, పంతంగి వెంకన్న, తీగల యాదగిరిరావు, బిక్షంలతో పాటు కాలనీలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వాలను కూల్చే సంస్కృతి బిజెపిదే



**చిట్యాల, జనవరి 14, ప్రభాతవార్త:**
దేశంలోని బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే సంస్కృతి బిజెపి పార్టీకి ఉందని, ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో బిజెపి పార్టీ ఈ కుట్రలను చేసిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ అన్నారు. చిట్యాలలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంను కూల్చేందుకు కెసిఆర్ కుట్ర చేస్తున్నారని పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఏమైనా జరగొచ్చు అని కాంగ్రెస్ పార్టీలో కేసిఆర్ కోవర్టులు ఉన్నారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి హోదాలో బండి సంజయ్ చౌకబారు వాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## షెడ్యూల్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**చిట్యాల, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలను షెడ్యూల్ ప్రకారమే నిర్వహించాలని ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఎన్నికలను వాయిదా వేసే ఆలోచన చేయకుండా షెడ్యూల్డ్ ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని కోరారు.

## అయోధ్య రామ మందిరం అక్షింతలు గడపగడపకు పంపిణీ కార్యక్రమం



**గుర్రంపోడ్, జనవరి 14, ప్రభాతవార్త :**
గుర్రంపోడ్ మండలం పరిధిలోగల పాల్వాయి మరియు నడికూడ గ్రామాలలో ఈరోజు అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను గడపగడపకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలోని బాగంగా అక్షింతలను దేవాలయంలో ఉదయం పూల ఆలయ పూజారిచే పూజా కార్యక్రమం చేపట్టి అనంతరం భజన కార్యక్రమాలతో గ్రామంలోని వీధివీధిన జై శ్రీరామ్ అనే నినాదంతో యువత పెద్దలంతా కలిసి అక్షింతలు పంపిణీ కార్యక్రమం చేశారు. అక్షింతలు పంపిణీ సమయంలో ప్రతి కుటుంబం నుండి మహిళలు నివాళులతో ఎదురు వచ్చి శ్రీరామనామం జపిస్తూ అక్షింతలు తీసుకొని వారి ఇండ్లలో ఉండేటటువంటి గుడిలో భద్రపరుచుకున్నారు. ఇలా గ్రామంలో పెద్దలు యువత పెద్ద ఎత్తున జైశ్రీరామ్ అనే నినాదంతో హోరెత్తించి అక్షింతలు పంపిణీ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి సుదర్శన్ మోహన్‌రావు మరియు నిమ్మగడ్డ సత్యనారాయణ, గుడి చైర్మన్ మాసిన కొండల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ గిరి రమేష్, వార్డు సభ్యులు బొడ్డుపల్లి నరసింహ, వెంకటాపురం శ్రీను, మాలే పర్వత్‌రెడ్డి, వెంకటాపురం అచ్చాలు, బైరెడ్డి రమేష్, నడ్డి యాదగిరి, గిరి, శ్రీనుగౌడ్, బొడ్డుపల్లి సత్యనారాయణ, గిరి శ్రీకాంత్‌గౌడ్, జోగు శ్రీను, బొడ్డుపల్లి జానయ్య, వెంకటాపురం యాదయ్య, గిరిచిన్న మారయ్య, ఉప్పల మల్లేష్, వెంకటాపురం విష్ణు, బొడ్డుపల్లి సైదులు, మాలె వెంకట్‌రెడ్డి, కోట్ల గిరి, మేస్త్రీ నరేష్, మేకల శివ, మేకల వెంకన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



**నల్లగొండఅర్బన్,జనవరి 14, ప్రభాతవార్త:**
ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆత్మస్థైర్యంతో, భోగబాగ్యాలతో ఆనందంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. వీటికాలనీలోని తమ క్యాంపు కార్యాలయం వద్ద సంక్రాంతి పర్వదినం మొదటి రోజులో భాగంగా భోగి పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. నల్లగొండ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలను వేసి కుటుంబ సభ్యుల మధ్య బోగి సంబరాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, చీరాపంకజ్ యాదవ్, కౌన్సిలర్లు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి సందినేని జనార్ధన్‌రావు, కనగల్ మండల అధ్యక్షులు ఐతగోని యాదయ్య, నాయకులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, కంచనపల్లి రవీందర్‌రావు, కౌకూరి వీరాచారి, యుగంధర్‌రెడ్డి, వెంకన్న, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, కాచం శేఖర్, శ్యాంసుందర్ రావు, కిరణ్, దోర్నాల నాగార్జునరెడ్డి, నర్సింగ్‌భట్ల నాగార్జున, యాదగిరి సహా మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం... గోదరంగనాయకుల స్వామి కళ్యాణం



**చిట్యాల రూరల్, జనవరి 14, ప్రభాతవార్త:**
చిట్యాల మండలం నేరడ గ్రామంలో శ్రీ ఆండాల్ అల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 43వ మార్గలి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శ్రీగోదా రంగనాయకుల స్వామి కళ్యాణం మహోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ అర్చకులు శ్రీరంగం పాండు రంగాచార్యులు గౌరవ అర్చకులు మరిగంటి రామచంద్రాచార్యులు ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆసీనులను చేసి స్వామి వారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈకళ్యాణ మహోత్సవానికి సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై స్వామివారికి తలంబ్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని హనుమంతు వాహనంపై శ్రీ గోదా అమ్మవారిని పల్లకి సేవలో ఊరేగింపుగా మేళతాళములతో భగవన్నామ సంకీర్తనలతో ఎదుర్కోళ్ళు నిర్వహించారు. సాయంత్రం లక్ష్మి అష్టోత్తర శత విష్ణుసహస్ర స్తోత్రము పారాయణం చేశారు. భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు. అగ్రామానికి చెందిన చెరుపల్లి గోవర్ధన్ కృష్ణవేణి దంపతులు పెరుమాళ్ళకు శ్రీ సీతారామ లక్ష్మణ, గోదాదేవి ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులకు వెండి కిరిటాన్ని కానుకగా సమర్పించారు. ఈకార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ పాపని జనార్ధన్, చైర్మన్ ముషం రామస్వామి, పిల్లలమర్రి లక్ష్మయ్య, గుర్రం బిక్షపతి, రామస్వామి, శ్రీనివాస్, రాపోలు యాదగిరి, మిరియాల వేణు, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యకారక పరిశ్రమల విస్తరణను నిలిపి వేయాలి



**చిట్యాల రూరల్, జనవరి 14, ప్రభాతవార్త:**
చిట్యాల మండలంలోని వెలిమినేడు, పట్టింపల్లి, పేరేపల్లి పరిసరాల ప్రాంతాలలో నివాసాలకు దగ్గరగా ఉన్న వివిధ రకాల కాలుష్యకారక పరిశ్రమల విస్తరణను నిలిపి వేయాలని కాలుష్య నివారణ పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు బిల్లపాటి లింగారెడ్డి కోరారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో ఆదివారం కాలుష్య నివారణ పర్యావరణ పరిరక్షణ సమితిని ఏర్పాటు చేసి ఆ సమితి ప్రచార పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణ నిలిపివేయాలని కోరుతూ రాష్ట్ర,జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాలుష్యకారక పరిశ్రమల నివారణకు ప్రజాప్రతినిధులు,ప్రజలంతా కలిసి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆసంస్థ ప్రధాన కార్యదర్శి ఊడుగు లింగస్వామి, సలహాదారుడు ఐతరాజు శ్రవణ్, కోశాధికారి నర్మెట్ట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన దైద రవీందర్



**కేతేపల్లి, జనవరి 14, ప్రభాతవార్త:**
భీమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మద్దెల యాదయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి దహన సంస్కారాల కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ రూ. 5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడుగుల మురళయ్య, ఎంపిటిసి బడుగుల రవీందర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్, గ్రామశాఖ అధ్యక్షులు నోముల రామకృష్ణ, మాజీ సర్పంచ్ నరేందర్, వార్డు మెంబర్ వీరయ్య యాదవ్, జగన్, గడ్డం బచ్చాయ, నాగయ్య,సైదులు, నగేష్, శ్రీను, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# డివైఎఫ్ఐ, ఐద్వాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల సంబరాలు

*మునగాల, జనవరి 14 ప్రభాతవార్త*

ముగ్గులు సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, మహిళలు వేసే రంగుల రంగవల్లి తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఆనందదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలకోవ గ్రామంలో దసరా, బతుకమ్మ ఉత్సవాలు, సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను జరపడం గ్రామంలో ఆనవాయితీగా ఎంతో ఉత్సాహంగా జరుపుతారన్నారు. మన సంస్కృతి ఉట్టిపడే విధంగా 750 మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొని జయప్రదం చేసినందుకు రాష్ట్ర మహిళా సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు అనంతు గురవయ్య, ఎస్కె సైదా, మండవ వెంకటాద్రి, కుంభజడ



వెంకటకోటమ్మ, కొంపెల్లి లింగయ్య, సురభి వెంకటనారాయణ, పాతకొట్ల లింగయ్య, మండవ వెంకటరావమ్మ, సురభి రేణుక, కందిబండ రమాదేవి, మండవ పార్వతమ్మ, బెల్లంకొండ మహేష్, శ్రవణం సతీష్, మండవ శంకర్, మండవ లింగయ్య, మహిళా సంఘం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ గ్రామశాఖ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి కత్రం చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ శ్రీకాంత్‌రెడ్డి కృషి అభినందనీయం

*కోదాడ రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*

క్రీడల అభివృద్ధికి కత్రం చారిటబుల్ ట్రస్టు సహాయ సహకారాలు అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. పట్టణంలోని కట్టకొమ్ముగూడెం రోడ్డు బైపాస్ పక్కన మైదానంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న కోదాడ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి చెందిన జట్లు నిరాశ చెందకుండా సాధన చేసి తిరిగి విజయం సాధించాలన్నారు. క్రీడల అభివృద్ధికి తమ సహకారం ఉంటుందన్నారు. క్రీడలు నిర్వహించిన నిర్వాహకులు కత్రం చారిటబుల్ ట్రస్టు సభ్యులు అనంతగిరి మండలం కిష్టాపురం యూత్ సభ్యులను ఆయన అభినందించారు. క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కత్రం చారిటబుల్ ట్రస్టు ఫౌ ండర్, ఎన్ఆర్ఐ కత్రం శ్రీకాంత్‌రెడ్డి అభినంద నీయులన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి బైపాస్ లెవెన్ లాజర్ టీం, ద్వితీయ బహుమతి మదర్ బాయ్స్ సాలార్జంగ్‌పేట, తృతీయ బహుమతి బబ్లు జట్టు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్‌జానీ, ఎర్నేని బాబు, ముత్తవరపు పాండురంగారావు, వంగవీటి రామారావు, ఎంపిపి చుండూరు వెంకటేశ్వరరావు, జడ్పీటీసి




కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, ఈదుల కృష్ణయ్య, బుర్ర పుల్లారెడ్డి, ప్రమోద్ రెడ్డి, తీగల నరేష్, ఆర్గనైజర్లు మోహన్‌రెడ్డి, ముడియాల సత్య నారాయణరెడ్డి, కత్రం కిరణ్‌రెడ్డి, నరేష్‌బాబు, సీతారాంరెడ్డి, పుల్లారావు, పట్టాభిరెడ్డి, జ్ఞానేందర్‌రెడ్డి, ఉప్పల నరసింహారావు, కత్రం చారిటబుల్ ట్రస్టు, కిష్టాపురం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన ఎన్నారై రవి ఫౌండేషన్

*అనంతగిరి, జనవరి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పాలవరం తండా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బానోతు సోమ్లా పేదరికంలో ఎన్నారై రవి ఉదారతను చాటుకుని తన ఫౌండేషన్ ద్వారా సోమ్లా కుటుంబానికి పెదకర్మకు 60 కెజిల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నారై బెల్లంకొండ రవిని స్థానిక సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనుబాబు, మట్టపల్లి నరేష్, నర్సింహరావు, రాజా, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీల ఏర్పాటు

*మునగాల, జనవరి 14 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ కోదాడ 2023 కార్యవర్గం వారు రూ. 15 వేలు విలువ కలిగిన నాలుగు సిమెంట్ బెంచీలను ఆదివారం మండల పరిధిలోని ముకుందాపురంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి సిమెంట్ బెంచీలు అందజేసిన వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఇమ్మడి సతీష్‌బాబును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో 2023 వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు, క్లబ్ గౌరవ సలహాదారులు సేకు శ్రీనివాసరావు, తాళ్లపాక సైదులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి

*మునగాల, జనవరి 14 ప్రభాతవార్త*

భోగి వేడుకలను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా భోగి వేడుకలను నిర్వహించారు. వేకువజామునే భోగి మంటలతో ప్రారంభమై వారి వారి ఇళ్ల భోగి మంటలు వేస్తూ పండుగకు స్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లో మహిళలు తమ ఇళ్ల ముందు ఆకర్షణీయంగా రంగవల్లులతో తమ ప్రతిభను చాటుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రాజకీయ పార్టీలు, స్వచ్ఛంధ సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. భోగి పండుగ ప్రత్యేకమైన భోగి మంటలతో సందడిగా గడిపిన అనంతరం సాయంత్రం వేళల్లో చిన్నారులకు భోగి పళ్ల పోసే కార్యక్రమాన్ని చేపట్టారు. పిల్లలకు భోగి పళ్ల పోసి ఆశీస్సులు అందించారు. చిన్నారులకు బోగి పళ్ల పోయడంతో ఆయురారోగ్యాలు పెరగడంతో పాటు నరదిష్టి, పీడలు తొలగుతాయనే నమ్మకంతో భోగి పళ్లు పోయనున్నట్లు సమాచారం. దీంతో పిల్లల మేధసున పెరగడంతో మహా విష్ణువు ఆశీస్సులు అందుతాయని పలువురు తెలిపారు.






## ఘనంగా భోగి పండుగ వేడుకలు

*నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో భోగి పండుగ వేడుకలు ఘనంగా వైభవోపేతంగా జరుపుకున్నారు. వైష్ణవ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోదాదేవి కళ్యాణంలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. ఇళ్ల ముందు రంగులతో పెద్ద పెద్ద ముగ్గులను వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. వీధులన్నీ ముగ్గులతో నిండిపోయాయి. పిల్లలు పోటీలు పడి గాలిపటాలను ఎగురవేశారు. పిండి వంటలను చేసుకుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు. భోగి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిల్లలకు భోగి పళ్లు పోశారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం

*అనంతగిరి, జనవరి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని రామాలయంలో గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భోగి పండుగను పురస్కరించుకుని గోదాదేవి రంగనాథస్వాముల కళ్యాణాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీని అని పురోహితులు సూర్యనారాయణ శర్మ భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చుండూరు మురళి రాణి, దాములూరి సత్యనారాయణ పార్వతి, పగిడి రామారావు, కొల్లు రంగారావు, శైలజ, రాధిక, ధనలక్ష్మి, రజని, భారతమ్మ, పగిడి లక్ష్మి, కొల్లు బేబి సంధ్య, అనసూర్యమ్మ, కల్పన, స్వరూప, నాగమ్మ, శశిరేఖ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల విగ్రహాలకు పాలాభిషేకం

*అనంతగిరి, జనవరి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు సహకారంతో జాతీయ నాయకులైన మహాత్మ గాంధీ, బాబూ జగ్జీవన్‌రామ్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ నాయకుల త్యాగాలతోనే దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సిద్ధించి బానిస సంకెళ్ల నుండి విముక్తి లభించిందన్నారు. నేడు స్వేచ్ఛాయుత సమాజంలో జీవిస్తున్నామంటే ఆనాటి జాతీయ నాయకుల పట్టుదల, త్యాగమే కారణమని కొనియాడారు. జాతీయ నాయకుల విగ్రహాలకు పాలాభిషేకంతో పాటు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్రా రజిత, ఉపసర్పంచ్ స్రవంతి, గూడపూరి పున్నయ్య, గద్దె రామారావు, శెట్టి కుటుంబరావు, వల్లభనేని బ్రహ్మం, కొల్లు సుబ్బారావు, చిప్పల రాంబాబు, సాంబశివరావు, రామ్మూర్తి, సైదులు, వీరబాబు, గంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర ఉద్యమాలు : గోద శ్రీరాములు

చౌటుప్పల్, జనవరి 14 ప్రభాతవార్త



జుప్రజా సమస్యలను పరిష్కరించడంలో సిపిఐ నిరంతరం పోరాడు తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ సమావేశం పగిళ్ల మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో పేద ప్రజల పక్షాన ఉద్యమాలను నిర్వహిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. మునుగోడు నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులను సత్వరం పరిష్కరించి ఫ్లోరైడ్ నుంచి ఈ ప్రాంత ప్రజలకు విముక్తి కల్పించా లన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, గాలయ్య, రామలింగం, కొండూరు వెంకటేశం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ యాదవ్, రొండి నర్సింహా, దాసరి అంజయ్య, యాదయ్య, నీళ్ల భిక్షపతి, మహేందర్‌రెడ్డి, యాదయ్య తదితరులున్నారు.

## ఉరేసుకుని యువకుడు మృతి

చౌటుప్పల్, జనవరి 14 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన చింతల కిరణ్(26) కుటుంబ కలహాలతో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చింతల రాములు కుమారుడు మృతుడు టైల్స్ వర్క్ చేస్తూ జీవనం సాగించేవాడు. ఇతడికి ఒక భార్య, ఇద్దరు పిల్లలు కలరు. భార్యతో చిన్న తగాదా పెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు. మృతునికి ఏడాది వయస్సు గల కుమారుడు, 11 రోజుల వయస్సు గల బిడ్డ కలదు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

మునుగోడు జనవరి 14 ప్రభాతవార్త



మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయప్రాంగణంలో ఆదివారం గోదాదేవి కళ్యాణ మహోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు విశేష సంఖ్యలో హాజరై కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. మహిళ భక్తులు తలంబ్రాలతో వచ్చి స్వామివారికి తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసాచారి, మోహన్‌రావు పంతులు, శుభమిత్ర ఆలయ చైర్మన్ బోయ గాలయ్య, ఎంపిటిసి బీమనపల్లి సైదులు, మాజీ జడ్పిటిసి జాజుల అంజయ్య, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, నందిపాటి భూపాల్, పోగుల సుదాకర్‌రెడ్డి, శంకరయ్య, మల్లయ్య,అనంతరెడ్డి, పరమేష్, చంద్రయ్య, ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

### ఐదు తులాల బంగారం, స్కూటీ స్వాధీనం

మర్రిగూడ, జనవరి 14 ప్రభాతవార్త



మహిళను ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని ఇంటి వద్ద దింపుతామని నమ్మించి బెదిరింపులకు గురి చేసి బంగారం దొంగిలించిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు నాంపల్లి సిఐ నవీన్‌కుమార్ తెలిపారు. ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన తిరుగండ్లపల్లి గేటు వద్ద అదే గ్రామానికి చెందిన సాటు సునీత మర్రిగూడకు వెళ్లేందుకు రోడ్డు పక్కన నిలబడి ఉండడంతో హైద్రాబాద్ సంతోష్‌నగర్‌కు చెందిన సభావత్ వెంకటేష్, సభావత్ కుమారిలు స్కూటీపై వచ్చి సునీతను మర్రిగూడకు ఎలా వెళ్లాలి అని అడిగి నిన్ను మర్రిగూడకు తమ ద్విచక్రవాహనంపై తీసుకెళ్తామని నమ్మించి స్కూటీపై ఎక్కించుకుని వెళ్తే క్రమంలో ఎరుగండ్లపల్లి గ్రామ శివారులోని పత్తి మిల్లు వద్ద స్కూటీని ఆపి సనీత మెడలోని సుమారు మూడు తులాల బంగారు పుస్తెల తాడు, ఒక తులం నల్ల పూసల గొలుసు లాక్కొని పరారయ్యారు. భాదితురాలు సునీత ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆదివారం మండల పరిధిలోని సరంపేట క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేవడుతున్న సమయంలో అనుమానాస్పదంగా వ్యవహరిస్తూ పారిపోవడానికి ప్రయత్నించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా సునీత వద్ద నుండి బంగారం దొంగిలించిన విషయాన్ని వెల్లడించి అంగీకరించారన్నారు. నిందితుల వద్ద నుండి ఐదు తులాల బంగారు ఆభరణాలతో పాటు స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవ హరించిన సిఐ, ఎస్ఐ కె. రంగారెడ్డి, ఎఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, సిబ్బందిని దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, నల్లగొండ ఎస్పీ చందనా దీప్తిలు అభి నందించారు. కేసు పరిశోధనలో సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడ్డాయని, ప్రజలందరూ సిసి కెమెరాల ఏర్పాటులో పోలీసులకు సహకరించాలని కోరారు.

## బాలాజినగర్ ఎంప్లాయీస్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

కోదాడ రూరల్, జనవరి 14 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సందర్భంగా బాలాజినగర్ కెఆర్ఆర్ కాలేజి క్రీడా ప్రాంగణంలో బాలాజినగర్ ఉద్యోగస్తులు, యువకులు కలిసి క్రికెట్ టోర్న మెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్‌టిఎస్ బర్మావత్ నాగ్యనాక్ మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రతి పండుగకు నిర్వహిస్తూ గెట్ టు గెదర్‌లాంటి వాతావరణాన్ని బాలాజినగర్ ప్రాంతం వాళ్లు నిర్వహించుకోవడం, కలుపుగోలుతనంగా మెలగడం అనేది చాలా మంచి కార్యక్రమమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన అభి నందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహణ కమిటీ సభ్యులు బానోతు రఘు నాయక్, ఎంపిఐ భూక్యా వీరేందర్‌నాయక్, ఎస్ఎస్‌రావు, కౌన్సిలర్ దారావత్ కైలా స్వామినాయక్, భూక్యా కోట్యానాయక్, మాలోతు సైదా నాయక్, రాజునాయక్, బానోతు సైదులునాయక్, బర్మావత్ వెంకటేశ్వర్లు, భూక్యా రవినాయక్, బానోతు జానునాయక్, రామానాయక్, ఫణి, లక్ష్మణ్, రవీందర్, నరేందర్, రాంబాబు, శ్రీహరి, బట్టు కృష్ణ, సైదాజాను తదితరులు పాల్గొన్నారు.

## కలకోవలో ముగ్గుల పోటీలు

మునగాల, జనవరి 14 ప్రభాతవార్త



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీలను ఆదివారం ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్యలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముగ్గులు తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలన్నారు. ఈ కార్యక్రమంలో జుగురి రమ్య, పనస రవీన విజయ్, గుండు భద్రమ్మలు జడ్జిలుగా వ్యవహరించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పనస విజయ్, దొంగరి అప్పారావు, సింహాద్రి, దొంతగాని రవిబాబు, పులి రాంబాబు, మందపల్లి ఉమామహేశ్వరరావు, చిర్ర శ్రీనివాస్, తిప్పని వీరయ్య, పనస శంకర్, చిన్న శ్రీను, పెద్ద శ్రీను, బొడ్డుపల్లి శ్రీను, సిద్దుల నాగేశ్వరరావు, సైదులు, జూకూరి ప్రవీణ్, మనకులేటి వీరబాబు, తిరపయ్య, పుల్లయ్య, ఆంజనేయులు, గుండు శ్రీను, నిమ్మ వెంకటేశ్వర్లు, నాగేష్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రవి మృతి బాధాకరం

.... నల్లగొండజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చందంపేట,14జనవరి,ప్రభాతవార్త:

మండలంలోని మోత్యాతండాకు చెందిన ఇస్లావత్ శక్రుబావోజీ కుమారుడు ఇస్లావత్ రవి మృతి బాధాకరం అని నల్లగొండజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మోత్యాతండాలో ఇస్లావత్ రవి కుటుంబసభ్యులను మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రవి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రవి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.ఆయన వెంట రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కేతావత్ శంకర్‌నాయక్, రమావత్ మోహన్ కృష్ణ,సర్పంచ్ అర్జున్‌సింగ్, రమావత్ తూలిసిరాం, వాడిత్యాబాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యమిత్రలకు కనీస వేతనం అందించాలి



మర్రిగూడ, జనవరి 14 ప్రభాతవార్త : గత 16 సంవత్స రాలుగా ఆరోగ్యశ్రీ విభాగంలో ఆరోగ్యమిత్రలుగా విధులు నిర్వ హిస్తున్న తమకు కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలని ఆరోగ్య శ్రీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆరోగ్య మిత్రలందరూ డిగ్రీ అర్హతతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్నారని, తమ ఉద్యోగులందరికీ స్కిల్డ్ ఎంప్లాయీస్‌గా గుర్తించి డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ కేడర్, లేదా హెల్త్ అసిస్టెంట్ కేడర్ కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారి చాలా మంది ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి లోనై అనారోగ్యం పాలవుతున్నా రన్నారు. మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో విధి నిర్వహణలో మృతి చెందిన ఆరోగ్య మిత్రలందరి కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.

## పండ్ల వ్యాపారస్తుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోదాడ రూరల్, జనవరి 14 ప్రభాతవార్త

కోదాడ పండ్ల వ్యాపారస్తుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక షాదీఖానాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాజీ కౌన్సిలర్ షమీుల్లా, గౌరవ అధ్యక్షులుగా కాంగ్రెస్ నాయకులు షేక్ బషీర్, గౌరవ సలహాదారులుగా సిహెచ్. కొండల్‌రెడ్డి, షేక్ ఖాజాబాయి, ప్రధాన కార్యదర్శిగా ఇస్మాయిల్, కోశాధికారిగా సుభాని నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉండాలని, ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో సభ్యులు జిలానీ, సలీమా, ఇమామ్‌సాహెబ్, నాగుల్, కుద్రతుల్లా, ఎల్లయ్య, సోందు, నరసింహారావు, శ్రీను, నాగుల్ తదితరులు పాల్గొన్నారు.



# ముందుకు రాని గుత్తేదారులు -సాగని అభివృద్ధి పనులు

## -ప్రయాణికులకు తప్పని తిప్పలు

*గుండాల, ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాల్లోని బీటీ రోడ్లన్ని అతుకుల బొంతలు .. గతుకుల రోడ్లుగా మారాయి. ప్రభుత్వం దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఏటా కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్న ఆచరణలో అధికారులు మాత్రం పనులను వేగవంతం చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇటీవల ఆలేరు నియోజకవర్గంలో దెబ్బతిన్న బీటీ రోడ్లను పక్క రోడ్లుగా తీర్చిదిద్దాడానికి 22 పనులకు గాను సుమారు రూ.4,079.06 లక్షలు మంజూరు చేసింది. ఇందులో 12 పనులకు రెండు, మూడు సార్లు టెండర్లు పిలిచిన గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో కోట్లాది రూపాయలు మంజూరు అవుతున్న అధ్వానంగా మారాల రూపురేఖలు మాత్రం మారడం లేదు. ఫలితంగా అధ్వానంగా మారిన రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సి న దుస్థితి నెలకొన్నది. మండలంలోని వెల్మజాల గ్రామానికి నుండి బురుజిబావి గ్రామానికి వెళ్ళే రోడ్డు మరమ్మత్తులకు సుమారుగా రూ.90లక్షలు నిధులు మంజూరు అయినప్పటికి పనులు చేయడానికి గుత్తేదారుల నుండి 3 సార్లు టెండర్లు పిలిచిన ఒక్కరు ముందుకు రాకపోవడంతో రోడ్డు పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. అలాగే సీతారాంపురం క్రాస్ రోడ్డు నుండి వయా మరిపడగ మీదుగా జనగామ ఎస్‌జే రోడ్డు వరకు రోడ్డు మరమ్మత్తుల గాను సుమారుగా రూ.117లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఇట్టి పనులు చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారుల నుండి మూడుసార్లు టెండర్లు పిలిచిన ఒక్కరు ముందుకు రాకపోవడంతో అధికారులు ఏమీ చేయలేని నిస్సాయక స్థితిలో ఉన్నారు. అలాగే గుండాల నుండి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్‌రోడ్డు వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టేందుకు సుమారుగా రూ.134.40 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని నకిరేకల్ నియోజకవర్గంలో ఐదు పనులు చేపట్టేందుకు సుమారుగా రూ.1288.70 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. ఇందులో రెండు పనులకు మూడుసార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రావడం లేదు. అలాగే తుంగతుర్తి నియోజకవర్గంలో 2 పనులు చేపట్టేందుకు సుమారు రూ.800 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. అలాగే మునుగోడు నియోజకవర్గం మూడు రోడ్డు మరమ్మత్తుల పనులు చేపట్టేందుకు సుమారుగా రూ.435.20లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. ఇట్టి పనులు సైతం ప్రారంభం చేయాల్సి ఉంది. భువనగిరి నియోజకవర్గం పరిధిలో 16 పనులు చేపట్టేందుకు సుమారు 3252.90లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఇందులో ఐదు పనులకు రెండు, మూడు సార్లు గుత్తేదారుల నుండి టెండర్లు పిలిచిన ఏ ఒక్కరు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఫలితంగా నెలల తరబడి అధ్వానంగా మారిన రోడ్ల మరమ్మత్తులు నోచుకోకపోతుండడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని జామచెట్ల బావి క్రాస్ రోడ్డు నుండి తుర్కలశాపురం వరకు వెళ్ళే రోడ్డు, సీతారాంపురం నుంచి వయా వెల్మజాల మీదుగా కొమ్మాయిపల్లికి వెళ్ళే రోడ్డు, జామ చెట్ల బావి క్రాస్ నుండి అంబాల వరకు, బండకొత్తపల్లి నుండి సూర్యాపేట జనగాం రోడ్డు వరకు వెళ్ళే బీటీ రోడ్లన్ని అధ్వానంగా మారి ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. టెండర్లు పిలిచిన లైసెన్స్ కలిగిన గుత్తేదారులు ఎందుకు ముందుకు రావడం లేదని పలువురు కాంట్రాక్టర్‌లను ప్రభాతవార్త వాకబ్ చేయగా చేసిన పనులకే ఏళ్ళ తరబడి నుండి బిల్లులు రాకపోతే తాము ఎలా పనులు చేయగలుగుతామని పేరు వెల్లడించడానికి నిరాకరించిన గుత్తేదారుల అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లోని గతుకుల రోడ్ల రూపు రేఖలు మార్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులతో పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# సంక్రాంతి సందర్భంగా ఘనంగా ముగ్గుల పోటీలు

*నూతనకల్,14జనవరి,ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలో ఆదివారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతులు,మహిళలందరూ ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులను వేసి అలరింపజేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చల్లా తేజ హాజరై పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం గ్రామంలోని యువతకు క్రికెట్ కిట్లు అందజేసి మాట్లాడారు. భవిష్యత్తులో యువతకు ఎలాంటి అవసరం ఉన్నా నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, ఇరుగు కిరణ్, కొంగల నరేష్ యాదవ్, సురిగి రామచంద్రు, వీరబోయిన వెంకన్న, మస్కాపురం లింగయ్య, బోర లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గాండ్ల చెరువులో తెప్ప పడవ పోటీలు

*పెన్‌పహాడ్,14జనవరి,ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని గాండ్ల చెరువులో ఆదివారం భోగి పండుగను పురస్కరించుకుని తెప్ప పడవ పోటీలను మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో కాశబోయిన పోశాలు జ్ఞాపకార్థం వారి కుమారుడు కాశబోయిన కృష్ణ నిర్వహించారు.ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సంఘం నాయకులు దాసరి పెద్ద మట్టయ్య విచ్చేసి పోటీలను ప్రారంభించారు.పోటీలలో 8మంది పోటీదారులు పాల్గొన్నారు. గెలిచినవారికి బహుమతులను అందజేశారు.ప్రథమ బహుమతి1016 మెరిగ సంతు, సాయిని రమేష్, ద్వితీయ 516 దాసరి సంతు,మెరిగ రామకృష్ణ,నూకల సుధాకర్, తృతీయ బహుమతి 250 ,నూకల రవి, దాసరి ప్రభాస్, నూకల వీరస్వామిలు గెలుపొందగా, వారికి బహుమతులను అంజేశారు.ఈ పోటీలు ,గ్రామస్తులను,చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దాసరి చిన్న మట్టయ్య,నూకల సైదులు, పొన్నెబోయిన సైదులు, కల్మెల సైదులు, శంకర్, రాజు, మహిళలకు గ్రామస్తులు, చిన్నారులు అధికసంఖ్యలో పాల్గొని తిలకించారు.

# ఊగిసలాటలో రుణమాఫీ నిధులు -ఉసురు మంటున్న అన్నదాతలు

## -అయోమయంలో కర్షకులు
## -మళ్ళీపోతున్న మాఫీ నిధులు

*గుండాల, ప్రభాతవార్త :*

గత ప్రభుత్వం వ్యవసాయ రైతాంగానికి ఉపశమనం కల్పించాలనే బృహత్కార లక్ష్యంతో రుణమాఫీకి పచ్చజెండా ఊపితే బ్యాంకర్లు మాత్రం వాత పెట్టి వెన్న పూస్తున్నారు. దశాబ్ధ కాలం నాటి వడ్డీ బయాయిలు చెల్లిస్తేనే మాఫీ నిధులు జమ చేస్తామని నిరోన్మమాటంగా తెల్చి చెప్తున్నారు. ఇప్పటి వరకు మాఫీ అయిన రుణమాఫీ నిధులను దేన్ని ప్రమాణికంగా తీసుకున్నారో స్పష్టత లేకపోవడంతో రుణమాఫీ నిధుల పంపిణీ వ్యవహారంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసింది. వాస్తవంగా లక్ష రూపాయల వరకు కొంతమంది రైతులకు రుణమాఫీ నిధులు అందినా, రూ.25వేల లోపు రుణాలున్న రైతులకు నేటికి రుణమాఫీ నిధులు అందకపోవడంతో నిత్యం అనేకమంది రైతులు బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ఇటీవల నూతనంగా అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏక కాలంలో ఒకేసారి రెండు లక్షల లోపు అప్పులు మాఫీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పిన హామీ నేటికి కార్యరూపం దాల్చకపోతుండడంతో పాటు గత ప్రభుత్వం మాఫీ చేసిన నిధులు జమకు నోచుకోక ఒకవైపు, మరోవైపు నయా సర్కారు మాఫీ చేస్తాను అన్న రెండు లక్షలు రుణమాఫీ నిధుల ప్రకటనపై స్పష్టత నివ్వకపోవడంతో అనేకమంది రైతులు గ్రామాల్లో తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఉదాహరణకు ఒక రైతు డిశంబర్ 11,2018లోపు లక్ష లోపు పంట రుణం పొంది మాఫీ జాబితాలో అర్హత పొందారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ రుణమాఫీ చేస్తుందని ఆశతో తీసుకున్న రుణాలను సదరు రైతు చెల్లించకపోవడంతో తీసుకున్న రుణానికి డబుల్ వడ్డీ కావడంతో బ్యాంకర్లు బకాయి వడ్డీలు చెల్లిస్తేనే రుణమాఫీ నిధులను బకాయి వడ్డీల చెల్లిస్తామని మొండికేస్తుండడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిన రుణమాఫీ నిధులను బకాయి వడ్డీల చెల్లింపులకు రైతుల ప్రమేయం లేకుండానే బ్యాంకుల దారి మళ్ళింపులు చేస్తున్నారు. ఇదేమిటని కొంతమంది రైతులు ప్రశ్నిస్తే వకాయి వడ్డీలను పూర్తిగా చెల్లిస్తే తిరిగి మాఫీ నిధులను మీ ఖాతాల్లో జమ చేస్తామని నిరోన్మమాటంగా తెల్చి చెపుతుండటతో వ్యవసాయ రైతాంగం దిక్కు తోచని స్థితిలో సుడిగుండంలో కొట్టుమిట్లాడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం బ్యాంకర్ల తప్పిదాలతో అనేక గందరగోళ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. వాస్తవంగా రుణమాఫీ నిధులను సెప్టెంబర్ రెండవ వారం లోపు రైతుల ఖాతాలో జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఇదిలా ఉంటే ఏ రైతు డిశంబర్ 11,2018లోపు రుణమాఫీ కింద అర్హత సాధించారో స్పష్టమైన జాబితాలు తయారు చేయాలని పలుమార్లు రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు సమితి క్షేత్రస్థాయిలోని బ్యాంకుల సిబ్బందికి మార్గదర్శకాలను జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. బ్యాంకుల్లో చేసిన తప్పిదాలతో అనేకమంది రైతుల రుణమాఫీ నిధులు తిరిగి వెళ్తున్నాయే తప్ప రైతుల ఖాతాల్లో జమకు నోచుకోక అనేక మంది రైతులు రుణమాఫీ నిధుల కోసం బ్యాంకులో చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీకి ఎంతమంది అర్హత సాదించారో, సదరు రైతుల వివరాలు, ఖాతాల వివరాలను, ఆధార్‌కార్డ్ వివరాలను నివేదించాలని ఆదేశాలు జారీ చేసిన తప్పుడు గణాంకలతో కూడిన వివరాలను పండడంతో పాటు రైతుల వివరాలను సైతం పూర్తిగా సేకరించి పంపకుండా చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు రైతుల రుణమాఫీ జాబితాలు పంపే సమయంలో బ్యాంకు ఖాతాలు ఒక రకంగా, మాఫీ నిధులు జమకు అయ్యే సందర్భంలో మరో ఖాతాలు ఉండడంతో మాఫీ నిధులు జమకు అయ్యే సందర్భంలో మరో ఖాతాలు ఉండడంతో మాఫీ నిధులు జమకు నోచుకోక అనేక మంది రైతులవి తిరిగే వెళ్ళిపోతున్నాయి. గత 25 రోజులుగా వ్యవసాయ రైతాంగం తీసుకున్న రుణమాఫీ నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గత నాలుగేళ్ళుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టుకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయ్యింది. రైతులను అడిగే సందేహాలకు నివృత్తి చేయాల్సి న లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తేస్తున్నారు. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,18,036 మంది రైతులకు సుమారుగా 942.14 కోట్ల రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. ఇట్టి రుణమాఫీ నిధులు జిల్లా పరిధిలోని 17 బ్యాంకులో పర్యవేక్షణలో రైతుల ఖాతాలో జమ కావాల్సి ఉంది. ఇప్పటి వరకు జిల్లాలో 59726 మంది రైతులకు సుమారుగా రూ.364.75 కోట్లు విడుదల చేశారు. మరో 58,325 మంది రైతులకు గాను 599.59 కోట్లు నిధులు రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉన్నట్లు జిల్లా అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో అత్యధికంగా ఎస్‌బీఐ బ్యాంకు పరిధిలో 34,959 మంది రైతులకు 297.46 కోట్ల నిధులు, ఏపీజీవీబీ బ్యాంకు పరిధిలో 31,464 మంది రైతులకు గాను 247.74 కోట్లు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో 14535 మంఇ రైతులకు గాను 63.14 కోట్లు, ఆంధ్ర బ్యాంకు పరిధిలో 10,759 మంది రైతులకు గాను 91.34 కోట్లు,బ్యాంకు ఆఫ్ బరోడా పరిధిలో 2317 మంది రైతుకు గాను 16.29 కోట్లు, కెనరా బ్యాంకు పరిధిలో 14069 రైతుల గాను 128.6 కోట్లు, సెంట్రల్ బ్యాంకు పరిధిలో 4958 రైతులకు గాను 39.01 కోట్లు, కార్పొరేషన్ బ్యాంకు నుండి 937 మంది రైతులకు గాను 7.66 కోట్లు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం పరిధిలో 19 42 మంది రైతులకు రూ.8.20 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. అలాగే 680 మంది రైతులకు ఆధార్‌కార్డ్ లేకపోవడంతో 3.92 కోట్లు నిలిచిపోయాయి. పంట రుణాలు పొంది చనిపోయిన 431 మంది రైతులకు 3. 51 కోట్లు జమ కావాల్సి ఉంది. కొందరు రైతులు లోన్ బకాయి ఉండొద్దనే ఉద్దేశ్యంతో డబ్బులు పూర్తిగా కట్టేశారు. ఇలా డబ్బును కట్టినప్పుడు ఆ లోన్ అకౌంట్ క్లోజ్ ఉందని, ఫలితంగా వచ్చిన డబ్బులు తిరిగి పోయాయని వెల్లడిస్తుండడంతో అనేకమంది రైతులు నెత్తి నోరు బదుకుంటున్నారు. కొన్ని బ్యాంకులు రెన్యూవల్ చేసిన క్రాస్‌లోన్ అకౌంట్లను మార్చడం, లోన్ రికవరీ కోసం రైతుల వెంట పడి పైసలు కట్టించుకున్న బ్యాంకులు .. మళ్ళీ లోన్ ఇచ్చేటప్పుడు పాత అకౌంట్ క్లోజ్ చేసి, కొత్త అకౌంట్ మీద లోన్ ఇవ్వడం, కొంతమంది రైతుల అకౌంట్లు ఇన్ యాక్టివ్ కావడంతో ఈ సమస్య ప్రధానంగా తలెత్తింది. దీంతో డబ్బులు జమకాక రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా రెన్యువల్ చేసుకుంటే ఎన్నేండ్లయినా అకౌంట్లు యాక్టివాగా ఉంటాయి. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే భరోసాతో చాలా మంది రైతులు రెన్యూవల్ చేసుకునేందుకు ముందుకు రాలేదు. ఫలితంగా ఇలాంటి అకౌంట్లన్ని ఇన్ యాక్టివ్ అయ్యాయి. అలాగే కొన్ని బ్యాంకులు ప్రతి మూడేండ్లకు, కొన్ని ప్రతి ఐదేండ్లకు రెన్యూవల్‌లో చేసిన క్రాప్లోస్ అకౌంట్లను మారుస్తున్నాయి. రెన్యూవల్ చేసుకునేందుకు వచ్చినా పాత లోన్ అకౌంట్‌ను తప్పనిసరిగా క్లోజ్ చేసుకుని కొత్త అకౌంట్ ద్వారా లోన్‌లు తీసుకోవాల్సి వచ్చింది. ఇలా కూడా చాలా మంది అకౌంట్లు క్లోజ్ అయ్యాయి. దీనికి తోడు రైతు బంధు తరహాలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా బ్యాంకర్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుండడంతో తీవ్ర గందరగోళానికి దారి తీస్తుంది. వాస్తవంగా ప్రభుత్వం తొల విడద మాఫీ చేసిన రూ.25వేల లోపు రుణాలు పొందిన అనేక మంది రైతుల నిధులు అందక నాలుగేళ్ళుగా నిరీక్షణ చేసిన నేటికి ప్రభుత్వం మాఫీ చేసిన రూ.99,999 రుణాల జాబితాల్లో కూడా పేర్లు గల్లంత కావడంతో లభోదిభోమంటున్నారు.

## అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

నూతనకల్,14జనవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పోటీలలో అత్యధిక సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలకు సహకరించిన దాతలకు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చురకంటి శ్యాంసుందర్‌రెడ్డి, యాస ముత్తారెడ్డి, ముత్యం ప్రసాద్‌లు పాల్గొనగా, ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. న్యాయ నిర్ణేతలుగా చురకంటి సుమతి, చురకంటి శశికళ,పగిళ్ల ప్రమీల, మేడిపల్లి శ్రీనులు వ్యవహరించారు. మొదటి బహుమతి జటంగి స్వప్న3016,దేవిరెడ్డి రామ్‌రెడ్డి జ్ఞాపకార్థంవారి మనుమడు దేవిరెడ్డి చంద్రాశేఖర్‌రెడ్డి బహుమతి దాతగా, రెండవ బహుమతి పొన్నం సింధుజ 2516 బండి వెంకన్న జ్ఞాపకార్థం వారి కుమారులు అనిల్,మహేష్ మధులు, మూడో బహుమతిని యాస నిత్య 2016



శ్రీమహాలక్ష్మి సిమెంట్ ఐరన్ మర్చంట్ తీగల శ్రీధర్‌రెడ్డి,నాలుగవ బహుమతి గిలకత్తుల స్వాతి 1516బండపల్లి ముత్తయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు బండపల్లి చంద్రు, ఐదవ బహుమతి బూడిద శైలజ, 1016 సాబాది రామ్‌రెడ్డి జాపకార్థం వారి కుమారుడు సాబాది అశోక్‌రెడ్డి బహుమతి దాతలుగా గెలుపొందినవారికి అందజేశారు. ప్రత్యేక బహుతుదాతలు మెట్టు కృపాకర్, మారగని, వెంకన్న, కొల్లు హనుమంతరెడ్డి, సాబాది వాసుదేవరెడ్డి, వీరమళ్ల నర్సయ్యలు,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమయిన సంక్రాంతి సంబరాలు

### ప్రశాంతంగా ఆనందోత్సాహాలతో పండగను జరుపుకోవాలి

### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త

తెలుగువారి సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి సంబరాలు మండలంలో అంబరాన్నంటాయి. బసవన్నల ఆటపాటలతో భోగి పండుగ సంబరాలు మొదలయ్యాయి. మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అన్నారు. ఆదివారం బసవన్నల విన్యాసాలను వారి ఇంటి ముందు తిలకించి తగు బహుమానాలను అందజేసి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలతో అందరి దు:ఖాలు



తొలగిపోవాలని, శుభపరిణామాలు అందరికీ దక్కాలని ఆయన భగవంతుణ్ణి ప్రారించినట్లు తెలిపారు. విన్యాసాలను గ్రామస్తులతో కలిసి తిలకించారు.

## గుట్టపైకి చేరిన పార్వతీ అమ్మవారు

నార్కట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అనాదిగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం భక్షగిపండుగ రోజున గట్టుక్రింత ఆలయంలో కొలువై ఉన్న అమ్మవారు గట్టుపైకి చేరుకున్నారు. ఆదివారం మూళతాళాలు, భాజా భజంత్రీలు, కోలాటాల నడుమ అమ్మవారిని పల్లకిలో ఆలయ అర్చక బృందం వేదమంత్రోఛ్ఛారణల మధ్య అమ్మవారిని గట్టు పైకి తరలించారు. ప్రతి సంవత్సరం భోగి పండుగ రోజున అమ్మవారిని గట్టుపైకి చేర్చి బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం అనంతరం అమ్మవారు మళ్ళీ గట్టు క్రింత ఆలయ ప్రవేశం జరుగుతుంది. సంక్రాంతి నుండి రథసప్తమివరకు మాత్రమే స్వామి అమ్మవార్లు కలిసి ఒకే చోటునుండి భక్తులను అనుగ్రహిస్తారు. ఇటువంటి ప్రత్యేక దర్శనాలను పొంది స్వామి అమ్మవార్ల అనుగ్రహాన్ని పొందడానికి



భక్తులు అనేక ప్రాంతాలనుండి తరలి వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుంటారు. కార్యక్రమంలో ఆలయ అర్చక బృందం, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

చిట్యాల రూరల్, జనవరి 14, ప్రభాతవార్త:

ఏఐసిసి మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మణిపూర్ రాష్ట్రంలోని తౌబాల్ జిల్లా నుంచి ప్రారంభమైన భారత్ జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజా ప్రతినిధులు స్థానిక శివాలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత్‌జోడో న్యాయ్ యాత్ర మొత్తం 110 జిల్లాలు, 100లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 67 రోజుల పాటు 6,713 కిలోమీటర్ల మేర కొనసాగనుందని మార్చి 20లేదా 21 తేదీలో మహారాష్ట్రంలోని ముంబాయిలో ముగుస్తుందని వివరించారు. లోక్‌సభ ఎన్నికల ముందు నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళడమే లక్ష్యంగా యాత్ర చేపట్టినట్లు తెలిపారు. అందరికీ న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుర నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో




డిసిసి ఉపాధ్యక్షులు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఆమనగంటి ఆంజనేయులు, ఎదుల్ల అజిత్‌రెడ్డి, ఏర్పుల నర్సింహ్మా, బైరబోయిన భిక్షం, ఏర్పుల కృష్ణ, ఒర్సు శ్రీను, చలమల్ల మధుసూదన్‌రెడ్డి, సాగర్ల నాగరాజు, నీలకంఠం నరేష్, గంట్ల రవీందర్‌రెడ్డి, బడే లింగయ్య, నూతి వెంకటేశం, ఏర్పుల యాదయన్న, ఏర్పుల రవి, యువజన నాయకులు నూతి తిరుమలేష్, ఆమనగంటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటలు... ముత్యాల ముగ్గులు

చిట్యాల రూరల్, జనవరి 14, ప్రభాతవార్త:

చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు అదివారం భోగి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. తెల్లవారుజామున భోగి మంటలు వేసి చలి కాచుకున్నారు. పిల్లలకు భోగి స్నానం చేయించి రేగు పండ్లతో ఆశీర్వదించారు. యువత గాలిపటాలు ఎగురవేశారు. మహిళలు ఉదయం ఇళ్ల ముంగిట రంగురంగుల ముత్యాల ముగ్గులు వేశారు. పిండి వంటలు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు.



## సూర్యాపేట వార్త

## దేవేందర్ తండ్రిని పరామర్శించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణంలోని బిసి కాలనీకి చెందిన చెర్వుగట్టు మాజి డైరెక్టర్ బొబ్బలి దేవేందర్ తండ్రి అనారోగ్యంతో కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆయనను మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త



భోగి పండుగ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశంను మర్యాద పూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్టు సత్తయ్య, మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు , మాఇ ఆలయ డైరెక్టర్ గడ్డం పశుపతి, మేరెడ్డి రుద్రారెడ్డి, మేడబోయిన కళ్యాణ్ తదితర నాయకులు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు

నార్కట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త



భోగి పండుగను పురస్కరించుకుని మండలంలోని మాండ్ర గ్రామంలో వెలసిన శ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యుల ఆధ్వర్యంలో భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను భక్తి శ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లెబోయిన రమేశ్, రజిత, మత్స్యగిరి, పుష్పలత, తరాల శ్రీను, రమణ, గు ండెబోయిన మల్లేష్, సరిత, సైదులు, పద్మ, సంతోష్‌రెడ్డి, అనంతరెడ్డి, భక్తులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కళాగని .... దొంతగాని

## జానపద, పౌరాణిక నాటకాలతో ప్రతిభ

## ప్రజానాట్యమండలి కళాకారుడిగా ప్రత్యేక గుర్తింపు

## ఏ ప్రచారానికైనా కేరాఫ్ అడ్రస్ దొంతగానే





**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 14 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్‌ప్రాంతంలో నాటితరం ప్రజానాట్యమండలి కళాకారుడిగా, అలాగే పౌరాణిక, జానపద నాటక వేషధారుడిగా ప్రదర్శనలు ఇచ్చి కళాగని దొంతగాని అనే పేరును సార్ధకం చేస్తున్నారు హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన నాటక కళాకారుడు దొంతగాని సత్యనారాయణ. హుజూర్‌నగర్‌ప్రాంతంలో ప్రజా చైతన్యంకోసం ఆనాటి కమ్యూనిస్ట్‌పార్టీ అనుబంధ ప్రజానాట్యమండలి కళాకారుడిగా 1974లో మొదటిసారిగా ఆయన నాటకప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. వంగపండు ప్రసాదరావు రచించిన భూభాగోతం అనే రాజకీయ వ్యంగ్య నృత్యనాటికను హుజూర్‌నగర్ ప్రాంతంతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా మహబూబ్‌నగర్, కృష ్ణ, గుంటూరు, ఖమ్మం జిల్లాలలో ఆయన 2వేలకుపైగా ప్రదర్శనలు ఇచ్చి రికారు ్డతో కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. దాదాపుగా 50 సంవత్సరాల నుంచి ఆయన ఒకవైపు ప్రజానాట్య మండలి కళాకారుడిగా పని చేస్తూనే నాటకాలపట్ల మక్కువతో వినాయకచవితి, శ్రీరామనవమి, దుర్గాష్టమి, క్రిస్మస్, సంక్రాంతివంటి పండుగలతోపాటు గ్రంధా లయ వారోత్సవాలలో జానపద, పౌరాణిక నాటకాలను ప్రదర్శించి అనేక ప్రశంసలు, అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. ఆయన తాళి, పుటుక్కు జరజర డుబుక్కుమే, ఊరుమ్మడి బ్రతుకులు, రాజకీయ భాగోతం, కన్నీటిబ్రతుకులు, ఛాన్స్, ఏక్‌దిన్‌కా సుల్తాన్, ప్రజారాజ్యం, కదలిక, నిప్పురవ్వలు, దారితప్పిన ఆకలి, సమా ధానం కావాలి, లెజెండ్, సూర్యోదయం, టైగర్ శివ వంటి జానపద, సాంఘిక నాటకాలతోపాటు శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర, అల్లూరి సీతారామ రాజు, మాయలపకీరు, వశీకరణం, శ్రీకృష్ణ రాయబారం, గయోపాఖ్యా ్యనం, సత్యహరిశ్చంద్ర వంటి పౌరాణిక నాటకాలలో పాత్రలతో ఎందరినో అలరించి మెపు ్పను పొందారు. ఎన్నో నాటక ప్రదర్శనలు ఇచ్చిన దొంతగాని సత్యనారాయణ తనతోపాటు ఎందరో యువ కళాకారులను ప్రోత్సహించివారిని తీర్చిదిద్దారు. ఆనాటి నాటకాలలో దొంతగాని సత్యనారాయణ తనతోపాటు ఆవులపాటి ప్రతాప్, ఎస్‌వీఎస్. రామయ్య, బత్తిని మల్లయ్య, ఎల్లావుల రాములు, పాలకూరి బాబు, చిలకరా జు నర స ్యయ్య, మిడిసనమెట్ల పిచ్చయ్య, సుతారి కృష్ణమూర్తి, గజవెల్లి శంభయ్య, బెజవాడ వెంకటేశ్వర్లు, దుగ్గి సైదులు, ఎస్‌కె.బాబు, అబ్బిమళ్ల నర్సి ంహారావు, చిచ్చుల వెంకటేశ్వర్లు, సోమగాని రాములు, కోలపూడి అబ్రహాం, పుట్ట సత్యనారాయణ, కోలపూడి దేవదానం, పిల్లి శ్రీనివాస్ వంటివారితో కలిసి సాంఘిక, జానపద, పౌరాణిక నాటకాలను ప్రదర్శించి కళకు కేరాఫ్ అడ్రస్‌గా తన ఇంటిపేరును మారు ్చకొని కళాగనిగా ఆయన పేరుపొందారు. 1986వ సంవత్సరంలో ఆయన ఒకవైపు నాటకాలువేస్తూనే మరోవైపు శ్రీవాణి గాన కళానిలయంఅనే సాంస్కృతిక సంస్థను 18మంది సభ్యులతో స్థాపించి 30, 40మందికిపైగా యువకులకు నృత్యా లు, నాటకాలు, పాటలు పాడటంలో శిక్షణ అందించారు. ఇలా శిక్షణ పొందిన వారిలో ధూళిపాల ధనుంజయనాయుడు, గుండు వెంకటేశ్వర్లు, ఇట్టిమళ్ల మధు, ఇట్టిమళ్ల రవి అనేవారు ఆ తర్వాత కాలంలో శిక్షకులుగామారిన వెనక ఆయన కృషి ఎంతో ఉంది. కేవలం నాటకాలే కాకుండా అడపాదడపా కొన్ని సినిమాల్లో సైత ం ఆయన నటించారు. మణికంఠ మహిమలు, అతనొస్తున్నాడు, త్యాగాల వీణ తెలంగాణతోపాటు ఎన్నో లఘుచిత్రాల్లో కూడా ఆయన పాత్రలు వేసి రాణించారు.

### ఏ ప్రచారానికైనా కేరాఫ్ అడ్రస్ దొంతగానే

కళాకారుడిగా నాటకాలు వేస్తూనే దొంతగాని సత్యనారాయణ హుజూర్‌నగర్ నియోజకవర్గంతోపాటు నల్లగొండ, ఖమ్మం ఉమ ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వ్యాపార ప్రకటనల కోసం ఎంపి, ఎమ్మెల్యే, స్థానికసంస్థల ఎన్నికల్లో రాజకీయ ప్రచారాలకు అవసరమైన క్యాసెట్లు రికార్డింగ్ చేయడం, మైక్‌లు వంటివి అందించడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారి రికార్డ ్ింగ్ క్యాసెట్లు, వీడియోలు చేస్తూ మరొక గుర్తింపును తెచ్చుకున్నారు. ఎన్నో కళాసేవలు అందించడంతోపాటు అందరి తలలో నాలికలా ఉన్న దొంతగాని సత్యనారాయణకు రాష్ట్ర సాంస్కృతిక సంస్థ ద్వారా అందాల్సిన గౌరవం పెద్దగా దక ్కలేదనే ప్రచారం ఉంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన ప్రతిభను గుర్తించి అందుకు తగిన గుర్తింపును ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం దొంతగాని సత్యనారాయణ జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులుగా, రంగస్థల కళాకారుల సంక్షేమసంఘం నియోజకవర్గ అధ ్యక్షులుగా పని చేస్తున్నారు.





# భట్రాజుల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్

## భ ట్రాజుల సంక్షేమం, అభివృద్ధికి చేయూతనిస్తా

## మంత్రి ఉత్త ్మ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 14 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా భట్రాజుల కులసంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం హుజూర్‌నగర్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ భ ట్రాజుల సంక్షేమం, అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని, చేయూతనందిస్తానన్నారు. త్వరలో భట్రాజులు నిర్వహించబోయే మొదటి వార్షికోత్సవ కార్య క్రమానికి తప్పకుండా హాజరవుతానని ఆయ న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు విలాసకవి రామరాజు, రాష్ట్ర కార్యదర్శి బాహాటం శ్రీనివాసరాజు, జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి రఘురామరా జు, ఉపాధ్యక్షులు సరికొండ రామలింగరాజు, మందపాటి శ్రీరామరాజు, తంగెళ్ల శైలజ, సూర్యాపేట డివిజన్ కన్వీనర్ బొల్లేపల్లి భాస్కర్‌రాజు, జిల్లాయువజన అధ్య క్షులు ప్రతికంఠం రఘురామరాజు, కార్యదర్శులు సరికొండ నాగరాజు, కూరపాటి వేణుగోపాలరాజు, కృష్ణంరాజు, ధేనుమకొండ రామరాజు, రాళ్లబండి వెంకటరా జు, సాయిరాజు, సరికొండ వెంకటప్పలరాజు, సింగం రామరాజు, నందూరి సత్యనారాయణరాజు, సరికొండ చంద్రశేఖర్‌రాజు, సరికొండ గణపతిరాజు, గుండాబట్టు మహేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీగోదారంగనాథస్వామి కళ్యాణం



**హాలియా, ప్రభాతవార్త. జూన్ 14:**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి అలయంలో శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణాన్ని అదివారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా అలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించి స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత పీఈవో కీసరి యుగేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, చంద్రయ్య, మహేష్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక కైట్ ఫెస్టివల్



**కోదాడ రూరల్, జనవరి 14 ప్రభాతవార్త**

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా కైట్ ఫెస్టివల్ నిలిచందని ఎంఈవో సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం బైపాస్ ప్లే గ్రౌండ్‌లో వాసవి యూత్ క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. కోదాడ ప్రాంతంలో కైట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే ప్రధమమని, ఈ ఫెస్టివల్‌కు పతంగులు ఎగురవేయడానిక వంద మంది యువకులు రావడం, ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం అభినందనీయమన్నారు. సామాజిక సేవలో ముందుండే వాసవి యూత్ క్లబ్ ఈ ఫెస్టివల్‌ను నిర్వహించడం కోదాడకు కొత్త శోభను తెచ్చిందన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవీటి గురుమూర్తి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కైట్ ఫెస్టివల్‌కు న్యాయనిర్ణే ్ణతలుగా విశ్వజ్ఞాచారి, ఏడుకొండలు, ఉపేందర్, ప్రభాకర్‌లు వ్యవహరించార. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేయడంతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పివిఆర్ మాల్ వారు అందజేసిన గిఫ్ట్ ఓచర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అనంతచక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్‌చంద్ర, పబ్బా గీత, గరిణె శ్రీనివాసరావు, చల్లా లక్ష్మీనర్సయ్య, జగిని ప్రసాద్, ఇమ్మడి రమేష్, చారుగండ ్ల రాజశేఖర్, రాయపూడి వెంకటనారాయణ, పందిరి సత్యనారాయణ, బెలిదె భరత్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీగోదారంగనాథస్వామి కళ్యాణం

**హాలియా, ప్రభాతవార్త. జూన్ 14:**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి అలయంలో శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణాన్ని అదివారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా అలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించి స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత పీఈవో కీసరి యుగేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, చంద్రయ్య, మహేష్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# భోగ భాగ్యాలను అందించే పండుగ భోగి

**నల్లగొండ అర్బన్, జనవరి 14, ప్రభాతవార్త:** భోగ భాగ్యాన్ని పండుగ భోగి అని మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బుర్రిశ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మొదటి రోజైనా భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ ఇంటి ఆవరణలో ఆదివారం ప్రత్యేక ముగ్గులు వేసి గొబ్బెమ్మలను అలంకరించి శ్రీకృష్ణుని పూజ చేసి భోగి మంటల ప్రారంభించి నృత్యాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడానికి మకర సంక్రాంతి అని పిలుస్తారని ఇలాంటి పండుగను కుల మతాలకతీతంగా, పార్టీలకతీతంగా జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. సాంస్కృతిక సాంప్రదాయ పద్ధతిని కొనసాగించే విధంగా సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. రైతులు సుఖ సంతోషాలతో ఉండి చీకటి నుండి వెలుగు వచ్చే వరకు మకర సంక్రాంతిలో చెడు పారద్రోలి వెలుగు వచ్చే విధంగా దేశంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండే ఉండాలని అన్నారు. అనంతరం బోగి మంటల్లో పాల్గొన్న వారికి వివిధ రకాల పిండివంటలను అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు ఖయ్యూంబేగ్, శ్రీనివాస్,ఉట్కూరు వెంకట్‌రెడ్డి, బొజ్జ మల్లికనాగరాజు, రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, దాసరి సాయి, గుర్రం ధనలక్ష్మి వెంకన్న, ఐబిసి ఛానల్ ఎండి ఏచూరి భాస్కర్ శైలజా, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ పుల్లారావు, పసల శౌరయ్య, నిమ్మల భీమార్జున్‌రెడ్డి, డాక్టర్ సుబ్బారావు, కట్ట వెంకట్‌రెడ్డి, కంది బజరంగ్ ప్రసాద్, లింగయన్న, సుధాకర్, చింతపల్లి వెంకన్న, రాచకొండ గిరి, కాకతీయ నగర్ విటి కాలనీసభ్యులు అంజమ్మ, సత్యనారాయణ, పాలకూరి బాలరాజు, నాగభూషణ, వీనెపల్లి లక్ష్మణ్‌రావు, రమాదేవి, నూకల జైపాల్‌రెడ్డి, నాగార్జున లింగస్వామి, బ్రహ్మం కృష్ణయ్య, ప్రవాస భారతీయులు వేద వ్యాస్, ప్రత్యూష, గాయత్రి, రాధిక, ఓరుగంటి శరత్‌చంద్ర, లలిత్‌చంద్ర, తదితరులు పాల్గొన్నారు.







## కమనీయం..రమణీయం..శ్రీగోదా కల్యాణం

### పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి దంపతులు

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

నల్గొండలో కనుల పండుగగా శ్రీగోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. అమ్మవారికి పట్టు వస్త్రాలను రాష్ట్ర ఆర్ అండ్ బి,సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దంపతులు సమర్పించారు. నల్లగొండ పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం జరిగే గోదాదేవి కల్యాణ మహోత్సవానికి తన నివాసం నుంచి తలంబ్రాల బియ్యం,పట్టు వస్త్రాలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సబితాదంపతులు తీసుకువచ్చారు. ఈసందర్భంగా మంత్రి నివాసం లో వేద మంత్రాలతో అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలతో ఆలయానికి మంత్రి దంపతులు తరలివచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలను,తలంబ్రాల బియ్యం సమర్పించారు.



# పండగ చెప్పే... పల్లె పాఠం



**చిట్యాల రూరల్, జనవరి 14,ప్రభాతవార్త:** సంక్రాంతి అంటే పల్లె పడుగ గుమ్మాల ముందు అందమైన ముగ్గులు వేసి ఆకాశంలోని హరివిల్లులను నేలపైకి దింపేందుకు ఆడుపడుచులు ఆనందంగా సొంతూళ్ళకు వస్తారు. రంగు రంగుల గాలి పటాలను ఆకాశంలోకి ఎగిరేసి కేరింతలు కొట్టేందుకు పిల్లలు సెలవుల్లో అమ్మమ్మ, నాన్నమ్మల దగ్గరకు తరలివస్తారు. ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమతున్న అభ్యర్థులు ఈపల్లె పండగ నుంచి ఎంతో నేర్చుకోవచ్చు. పండగ కోసం ఒకటి రెండు రోజులు సొంతూళ్ళకు పచ్చి సేదతీరుతారు ఈ సమయమంతా వృదా అనుకుంటే పొరపాటే. ఈ పండుగ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఇవి పోటీ పరీక్షల కోసమే కాదు. జీవిత పాఠాల్లా ఎంతో ఉపకరిస్తాయి.

### భోగితో.. కొత్త ఆలోచన

భోగి పండుగ వేళ చలి కాచుకునేందుకు మంటలు, పెడుతాం. ఇంట్లోని పాత వస్తువులు అన్ని అందులో వేసి వెచ్చగా చలికాచుకుంటాం అభ్యర్థులు దీన్ని ఒక పాఠంగా తీసుకోవాలి. మీ బుర్రను తొలిచే ప్రతికూలమైన పాత ఆలోచనల్ని మంటల్లో వేసేసినట్టు మనుషులలోనే దహించివేయాలి. పోటీ పరీక్షల్లో ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఉండాలి

### ముగ్గు... ఏకాగ్రత

పండగ వేళ ఆడపడుచులు ముగ్గులు వేస్తూ పోటీ పడతారు. ఎంతో ఏకాగ్రతతో చుక్కలు కలిపి ఏమాత్రం తేడా రాకుండా జాగ్రత్తపడతారు. అలా విద్యార్థులు పూర్తి ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలి. ముగ్గు వేసే మహిళలకు కొండంత ఓపిక ఉంటుంది. అభ్యర్థులు కూడా అలా ఉంటేనే విజయం సొంతమవుతుంది.

### అలసట లేని గాలిపటం

పిల్లలు పతంగుల్ని ఎంత సంబరంగా ఎగరేస్తారంటే ఉదయం నుంచి సాయంత్రం వరకు మైదానంలో నిల్చున్నా వారికి అలసట తెలియదు. అభ్యర్థులు అలాంటి శక్తిని అందిపుచ్చుకోవాలి. ఇష్టమైన పని చేస్తుంటే సమయం తెలియదు. అలా చదవడం అలావాటు చేసుకోవాలి.

### అన్నదాతల నమ్మకం

సంక్రాంతి రైతుల పండగ ఈ సమయంలో చేతికి వచ్చే ధాన్యంతో సంతోషంగా ఉంటారు. ధాన్యపు రాశుల వెనకవారి కష్టాలు ఉంటాయి. ప్రకృతి విపత్తులు వచ్చి పంట దెబ్బతిన్నా రైతన్న నిరాశ చెందక కాలానుగుణంగా మరో పంటను మార్చి పండిస్తారు. విద్యార్థులు కర్షకుడి బాటలో నడవాలి. ఒక్కసారి పరీక్షలో సాదించలేమని నిరాశ చెందకుండా మళ్ళీ ప్రయత్నించి చివరికి విజయం సాధించాలి.

### పల్లెపాలన

విద్యార్థులు పుస్తకాలలో చదువుకునే అనేక అంశాలు పల్లెల్లో ప్రత్యేక్షంగా చూడవచ్చు. ఉపాధి,హామీపై ప్రశ్నలు రావొచ్చు. ఇరుగు పొరుగు వారితో మాట్లాడితే కొత్త విషయాలు తెలుస్తాయి. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మాట్లాడితే పథకాలపై పట్టు సాధించవచ్చు. పల్లెలోని కార్యాలయాల గురించి సరదాగా తెలుసుకుంటే విషయ పరిజ్ఞానం విస్తృతమౌతుంది.

## భవన నిర్మాణ కార్మికులకు వృత్తి నైపుణ్య శిక్షణ



**చండూరు,14జనవరి,ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి పక్కన గల ఓల్డ్ స్కూల్లో నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో గత 12 రోజులుగా గ్రామీణ భవన నిర్మాణ కార్మికులకు వృత్తి నైపుణ్యంపై ప్రత్యేక శిక్షణ కొనసాగుతోంది. 18సంవత్సరాలనుండి 45 సంవత్సరాల వయస్సులోపువారికి ఈ సంస్థ సెంట్రల్ ఇన్చార్జ్ ఎస్‌డి అఫ్రోజ్ శిక్షణ ఇస్తున్నారు. ఇందులో మూడు బ్యాచులు విభజించారు. ఒక్కో బ్యాచ్‌కి 30మంది చొప్పున 90మంది కార్మికులు శిక్షణ సద్వినియోగం చేసుకుంటున్నారు. 15 రోజులు శిక్షణ పూర్తి అయినవారికి రూ.4500 ఇవ్వనున్నట్లు సంస్థ పేర్కొంది. మరో నాలుగురోజుల్లో మొదటిబ్యాచ్ పూర్తి కానుంది, ఈ సందర్భంగా ఇన్చార్జ్ అఫ్రోజ్ మాట్లాడుతూ కార్మికులకు నిర్మాణ విధానంపై అవగాహ,పలు సూచనలు , జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆసక్తి గల లేబర్ కార్డు కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంఓల ట్రైనర్ రాములు, శివాజి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చెన్నగాని శేఖర్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీగోదా రంగనాధ స్వామి కళ్యాణ మహోత్సవం





**వలిగొండ ప్రభాతవార్త:** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా దేవస్థానంలో ఆదివారం శ్రీ గోదా రంగనాధస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు భక్తులకు వివరిస్తూ గోదాదేవి అంటే సాక్షాత్తు లక్ష్మీదేవి యొక్క స్వరూపమే. మనందరం ఆ పరమాత్మ దగ్గరకు చేరడానికి తిరుప్పావై అనే 30 పాటలను రోజుకు ఒకటి చొప్పున 30 రోజులు గానం చేస్తూ ఆ స్వామిని చేరే మార్గం చూపించింది. శ్రీ గోదాదేవి భక్తికి ఆ స్వామివారు పరవశించి శ్రీరంగానికి పిలిపించుకొని అందరూ చూస్తుండగానే గోదాదేవిని తనలో ఐక్యం చేసుకున్నారు. ఇదంతా కూడా మకర సంక్రాంతి ముందు రోజైన భోగి నాడు జరిగింది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని భోగి పండుగ రోజున శ్రీ గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవాని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు కళ్యాణోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. బద్దం పుల్లారెడ్డి, అర్చన దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎంపీపీ నూతి రమేష్ రాజ్ దంపతులు, జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి దంపతులు, ఎంపీటీసీ సామ రాంరెడ్డి దంపతులు, భువనగిరి ఆర్డీఓ అమరేందర్ దంపతులు, రామలింగారెడ్డి దంపతులు, అర్చక సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సృజన్మాతకతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు

## -మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి

*మిర్యాలగూడ, జనవరి 14 ప్రభాతవార్త*

మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడుతాయని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి అన్నారు. అదివారం పట్టణంలోని శాంతినగర్ 27వ వార్డులో కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు అమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగు కన్సోలేషన్ బహుమతులను తిరునగరు నాగలక్ష్మిభార్గవ్ అందజేశారు. ఈ ముగ్గుల పోటీల్లో సుమారు 145మంది మహిళలు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా లక్ష్మమ్మ, పావని, కల్పన, విమల, కోమలి, విజయకుమారిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు



దుర్గాప్రసాద్, శివ, శ్రీను, శశి, హరి,ప్రశాంత్, సైదులు, నరేష్,చారి, పవన్, భరత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం కోసం పోరాడాలి

*మిర్యాలగూడ, జనవరి 14 ప్రభాతవార్త*

రాజ్యాధికారమే బిసిల లక్ష్యం కావాలని బిసి దళపతి డాక్టర్ పరికిండ్ల అశోక్ అన్నారు. బిసి ఉద్యమరూపకర్త కీర్తిశేషులు సాంబశివరావు రచించిన బిసి మ్యానిఫెస్టో గ్రంథము 5వ ముద్రణని అదివారం మిర్యాలగూడలో అవిష్కరించి మాట్లాడుతూ మేమెంతో మాకంతా..మీరెంతో మీకంత..అనే సామాజిక న్యాయాన్ని పాటిస్తూ సగానికి పైగా ఉన్న బిసిలకు గ్రామపంచాయతీ నుండి పార్లమెంట్ స్థాయి వరకు సముచితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా గణనలో కులగణన చేపట్టాలని గత ఏడాది కాలంగా ప్రధానమంత్రి సన్నిదికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమం చేపట్టి, భారతదేశంలోని 8 రాష్ట్రాలను తిరిగి ఇప్పటి వరకు 20లక్షల ఉత్తరాలను ప్రధానమంత్రికి చేరవేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కూటమి కేంద్రంలో వచ్చే ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని



హామీ ఇవ్వడం అభినందనీయమని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వెంటనే కులగణనను చేపట్టాలని బిసి దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ డిమాండ్ చేశారు. బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ జాడి రాజు, బిసి జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల సైదులుముదిరాజ్, పున్న రాములు, మురళియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు ఉన్నతస్థాయికి ఎదగాలంటే చదువే ప్రధానం

## ఎన్నారై వాసుదేవాచారి

*మిర్యాలగూడ, జనవరి 14 ప్రభాతవార్త*

దామరచర్ల మండలం కొండ్రపోల్‌లో డాక్టర్ బి.అర్ అంబేద్కర్ గ్రంధాలయాన్ని ఎన్నారై విశ్వనాధుల వాసుదేవాచారి ప్రారంభించారు. గ్రామంలో ఉన్న ర్యాగానాయక్ కమ్యూనిటీ భవనాన్ని అదే గ్రామానికి చెందిన ఎన్నారై వాసుదేవాచారి, అయన తండ్రి బ్రహ్మాచారిల సహాయ సహకారాలతో అందరికి విజ్ఞానాన్ని పంచే గ్రంధాలయంగా మార్చారు. నిర్మాణం పూర్తయిన గ్రంధాలయాన్ని భోగి పర్వదినం సందర్భంగా ప్రారంభించారు. అనంతరం వాసుదేవాచారి మాట్లాడుతూ చదువు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తుందని, ప్రతి పౌరుడు ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే చదువే ప్రధానమన్నారు. సర్పంచ్ రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పగిడి రామలింగయ్యయాదవ్‌లు మాట్లాడుతూ వాసుదేవాచారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పులి



మట్టయ్య, పోలేపల్లి రాములు, గ్రామకార్యదర్శి శారద, సుబ్బారావు, చరిత్ర లెక్చరర్ రవికుమార్, సంపత్, అహ్మద్, బిక్షం, అసిస్టెంట్ ప్రొఫెసర్, రవి, పులి సాయన్న, న్యాయవాది మట్టపల్లి శ్రీధర్‌గౌడ్, కొండా రాంబాబు, శ్రీను, కరుణాకర్, మణి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవలో లయన్స్ క్లబ్ ముందంజ

*శాలిగౌరారం 14 ప్రభాతవార్త*

సమాజంలో పేద ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ మందంజలో ఉందని లయన్స్ క్లబ్ జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యుంగలి రామకృష్ణగౌడ్ సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు విద్యా, వైద్యంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో లయన్స్ క్లబ్ విశేష కృషి చేస్తుందన్నారు. ముగ్గుల పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన నిమ్మల రాధికకు, నిమ్మల రమాదేవికి, బుడిగ విజయకు నగదు పారితోషికంతో పాటు శారీ, మెమోంటోలు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి కోడే సతీష్, చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగళి రామకృష్ణగౌడ్, జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, జోనల్ చైర్మెన్ రావిరాల



అశోక్, ఎర్ర శంభులింగారెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మారం వేణుగోపాల్‌రెడ్డి, బచ్చు ఆంజనేయులు, దునక వెంకన్న, సిఎం రెడ్డి, మారోజు వెంకటచారి, దామెర్ల శ్రీనివాస్, వడ్లకొండ భిక్షం, జోగు శ్రీనివాస్, నిమ్మల వీరస్వామి, చిత్తలూరి శ్రీనివాస్, రాపాక రాజు, బట్ట వీరబాబు, మహిళలు పాల్గొన్నారు.

# గౌడ సంఘము నూతన కమిటికి అభినందన

*చిట్యాల, జనవరి 14, ప్రభాతవార్త:*

నూతనంగా ఎన్నికైన చిట్యాల పట్టణ గౌడ్ కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని ఆంజనేయులు గౌడ్, సంఘం నూతన అధ్యక్షులు మారగోని రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, కోశాధికారి రేగులగడ్డ నరసింహ గౌడ్, ఉపాధ్యాక్షులు ఉయ్యాల మల్లేష్‌గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్,



మేకల సురేష్‌గౌడ్, మేకల శివగౌడ్, మారగోని శ్రవణ్‌గౌడ్, కాసుల శంకర్ గౌడ్, బొడ్డు శంకర్ గౌడ్, పాలకూరి వెంకన్న గౌడ్, నేలపట్ల సంతోష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.




# రైలు ఢీకొని వృద్దుడు మృతి

*మిర్యాలగూడ క్రైం, జనవరి 14 ప్రభాతవార్త*



రైలు ఢీకొని వృద్దుడు మృతి చెందిన సంఘటన అదివారం మిర్యాలగూడ మండలం టీక్యాతండా సమీపంలో వెలుగుచూసింది. రైల్వే ఎస్ఐ సాలకమ్మ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన నామిరెడ్డి యాదగిరిరెడ్డి(70)గా గుర్తించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, ఈ సంఘటన ప్రమాదమా, అత్మహత్యా అనే విషయం విచారణలో తేలాల్సి ఉందన్నారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*కొండమల్లేపల్లి 14 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్‌లో గల షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరం ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ వారి సహకారంతో ఈ నెల 16 మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుందని షిలోహు మినిస్ట్రీస్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఏలాంటి రుసుము లేకుండా ఉచితంగా ప్రజలకు వైద్యుల పర్యవేక్షణలో మెడికల్ ల్యాబ్ టెస్టులు, బి.పి. షుగర్ పరీక్షలు, ఈసిజి, ఎక్స్‌రే మరియు దంత పరీక్షలు, కంటి పరీక్షలు, జనరల్ పరీక్షలు అన్ని ఉచితంగా ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కొండమల్లేపల్లి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

*కొండమల్లేపల్లి 14 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల ప్రజలకు రైతు సోదరులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు. ప్రగతి సంకేతమైన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రాంతిగా జరుపుకుంటున్నామని ఇది ప్రకృతిలో జరిగే మార్పు మాత్రమే కాదని మన జీవితంలోను ప్రగతితో కూడిన మార్పు రావాలన్న సందేశాన్ని సంక్రాంతి పండుగ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి కనుమ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబరాలు జరుపుకోవాలని తెలిపారు. సకల జనహితానికి ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు కలుసుకునే ఈ సంక్రాంతి పండుగ కొత్త మార్పుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు.

# వైభవంగా గోదారంగనాయకుల కళ్యాణ వేడుకలు

### - భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

నేరేడుచర్లటౌన్ జనవరి 14 ప్రభాతవార్త

ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా నేరేడుచర్ల మండలం, పట్టణంలోని పలు ఆలయాల్లో అత్యంత వైభవంగా సాంప్రదాయసిద్ధంగా శ్రీగోదాదేవి కళ్యాణ మహోత్సవా న్ని నిర్వహించారు. నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవిసమేత శ్రీవెంకటేశ్వరసా వ్మి ఆలయంలో, మండలంలోని పెంచికల్‌దిన్న రామాలయంలో, దిర్శించర్లలోని రామాలయంలో ఆదివారం వేదపండితులు ఇరువంటి శ్రీపాదశర్మ, ఇరువంటి శ్రీనివాసరావుశాస్త్రి, హరిసురేష్‌కుమార్‌శర్మల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా, వేదమంత్రాలతో కళాణోత్సవాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. గోవిందనామస్మరణతో మార్మోగింది. ఆలయాలన్నీ ఆధ్యాత్మికశోభను సంతరించుకునా న్నయి. ఈ సందర్భంగా కళ్యాణోత్సవ వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదానం



నిర్వహించారు. నేరేడుచర్లలోని శ్రీవెంకటేశ్వరసా వ్మి ఆలయంలో ఆలయ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాస్, రమేష్‌తోపాటు ఆలయాల కమిటీల చైర్మన్లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# సంప్రదాయసిద్ధంగా భోగి

### - భోగి మంటలువేసిన యవతీ యువకులు

నేరేడుచర్లటౌన్ జనవరి 14 ప్రభాతవార్త

స ంక్రాంతి పండుగలో భాగంగా మొదటిరోజు ఆదివారం భోగిపండుగను నేరేడుచర్ల పట్టణం, మండలంలో అత్యంత సాంప్రదాయసిద్ధంగా జరుపుకున్నారు. వేకువజాముననే వీధి వీధినా యువతీ యువకులు గృహాలలో ఉన్న పాత సామాన్లతో, కర్రలతో, ఆవుల పేడతో చేసిన భోగి పిడకలను మంటల్లోవేస్తూ పిల్లలు, పెద్దవారు తరతమబేధం లేకుండా ఉత్సాహంగా ఆనందోత్సాహాలతో భోగి మంటలు వేశారు. అన్ని గ్రామాలు, వీధులు భోగి పండగతో సందడి వాతావరణం కనిపించింది. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలతో గ్రామాలలోని వీధులు సంక్రాంతిశోభకు మరింత వన్నె తెచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేసేలా చిన్నారులు పట్టు వస్త్రాలుధరించి ఆటలు ఆడటం కనిపించింది. పండగ సందర్భంగా మహిళలు గృహాల ఎదుట రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దడంతో వీధులు మొత్తం కొత్త శోభను సంతరించుకుంది. పలు ప్రాంతాల్లో క్రీడాపోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో నివసించేవారు, బంధువులు, మిత్రులు, అడపడుచులు, అల్లుళ్ల గ్రామీణ ప్రాంతాలకు చేరుకోవడంతో గృహాలన్నీ కోలాహలంగా కనిపించాయి.

# ఉచిత రక్తదాన శిబిరం

నేరేడుచర్లటౌన్ జనవరి 14 ప్రభాతవార్త

స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగల సందర్భంగా పాత నేరేడుచర్లలోని రామాలయంలో ఆదివారం హుజూర్‌నగర్ చైతన య ట్రస్ట్ ఆధ్వర యంలో ఖమ్మం సంకల్ప ఆర్గనైజేషన్ సహకారంతో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి నాగిరెడ్డి మాటా ్లడుతూ రక్తం కొరతతో ఎవరు చనిపోవద్దు అనేసంకల్పంతో ఎంతో కష్టమైనా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఈ శిబిరం రెండవసారి నిర్వహిస్తున్నామన్నారు. జన చైతన్యట్రస్ట్ సభ్యులకు, సంకల్ప ఆర్గనైజేషన్ సభ్యులకు ముఖ్యంగా రక్తదానం చేసిన 54మంది రక్తదాతలకు పండ్లు పంపిణీ చేసిన ఎం.అనిల్, గుడ్లు అందజేసిన పినపరాళ్ల వంశీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర బిజెపి నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం నాయకులు పాల్వాయి రమేష్, యడవెల్లి నర్సి రెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు



మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, నటరాజ్, రమణ, చారి, పినపరాళ్ల వంశీ, పిల్లి శివ, రమేష్, శ్రీపతి, రాజేష్, సంకల్ప ఆర్గనైజేషన్ సభ్యులు, ఆశావర్కర్లు విజయ, మంజుల, యడవెల్లి సైదిరెడ్డి, కొణతం సాయికిరణ్‌రెడ్డి, శ్రీపాద వేణు, యడవెల్లి రాకేష్‌రెడ్డి, దారోజు భరత్, చిలకరాజు రాము, రాగిరెడ్డి రాజేష్‌రెడ్డి, సుమంత్, సిరికొండ లోకేష్, చంచల కిరణ్, కడియం సతీష్, నన్నెపంగ విజయ్, వెన్నం సురేష్, కాలం నాగయ్య, తాటికొండ సంజీవరెడ్డి, వరప్రసాద్, జి.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి ప్రో కబడ్డీ పోటీలు

### - విజేతలకు బహుమతులు ప్రదానం

నేరేడుచర్లటౌన్ జనవరి 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 12నుండి 14వరకు నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి ప్రో కబడ్డీ పోటీలు ఆది వారం ముగిశాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు జడ్‌పిటిసి రాపోలు నర్స య్య, ఎస్ఐ పరమేష్‌లు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి అమరారం జట్టు రూ.15,016లు, షీల్డ్ గెలుచుకోగా, ద్వితీయ బహుమతి బేతవోలు జట్టు రూ.12,016లు, తృతీయ బహుమతి పొనుగోడు జట్టు రూ.10,016లు గెలుచుకున్నాయి. చతుర్ధ బహుమతి రామనర్స య్య క్లబ్ దాసారం రూ.8,016లు, షీల్డ్, పంచమ బహుమతి స్థానిక అంబేద్కర్‌యూత్ రూ.6,016లు, షీల్డ్ గెలుపొందాయి. బెస్ట్ రైడర్‌గా సిహెచ్.వీరబాబు పొనుగోడు ఎంపికకాగా, బెస్ట్ డిపెండర్‌గా పవన్ అంబేద్కర్ యూత్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో దాతలు పార్ధనబోయిన నాగరాజు, బుర్రి పెదసైదులు, వాసికర్ల చంద్రశేఖర్, నాగరాజు, పసుల వెంకయ్య, పాతకోటి మధు, సృజన, సైదిరెడ్డి, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



ఇంటి పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడంతో కదలలేని పరిస్థితిలో మంచానికే పరిమితమైన మండల కేంద్రానికి చెందిన నారబోయిన యాదమ్మను శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సైదులు పరామర్శించారు. యాదమ్మ వైద్య ఖర్చులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట తుప్పటి బీరప్ప, తాళ్లపల్లి పున్నం, శ్రీను, కృష్ణమూర్తి, మచ్చగిరి, మల్లేష్ నాగరాజు, నరేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# స్వయంభు సన్నిధిలో మంత్రి ఉత్తమ్‌కు పూర్ణకుంభ స్వాగతం

మేళ్లచెరువు జనవరి 14 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ వ్రరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖమంత్రి నలమాద ఉత్తమ్ కు మార్‌రెడ్డికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రి ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి పదా ్మవతి దంపతుల గోత్రనామాల పేర్లతో అభిషే కములు నిర్వహించారు. ఉత్తమ్‌ను ఆశీర్వదించి సత్కరించారు. ఆలయంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, మహా శివరాత్రి తిరునాళ్ల జాతరను గొప్పగా జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీగోదా రంగనాధుని కళ్యాణ మహోత్సవం

మేళ్లచెరువు జనవరి 14 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ కార్య క్రమాల్లో భాగంగా భోగి, సంక్రాంతి సందర్భంగా శ్రీగోదా రంగనాధుని కల్యాణ మహోత్సవములు, గ్రామోత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. వందలాది మంది మహిళల కలశాలతో మేళతాళములతో, భజన కోలాటములతో, గ్రామోత్సవం, ఎదుర్కోళ్ల ఉత్సవం, కళ్యాణ ఉత్సవ ం కన్నుల పండువగా సాగింది. దీపారాధనలు, విశ్వక్సేన ఆరాధన, కంకణధారణ, సకల దేవీదేవతలఆహ్వానం, పుణ్యాహవచన ం, పుష్పాలంకరణ, పట్టువస్త్రాల సమ ర్పణ, జిలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళహారతులు, సప్తహారతులు, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా లలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్య లు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నర్సింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, రాధాకృష్ణమూర్తిశర్మ, విష ్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న సుధాబ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 14 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేస యున్న ఆదివరాహ శ్రీలక్ష్మి న ర్సింహవేణుగోపాలస్వామి దేవాల యంలో ఆదివారం గోదారంగనా ధస్వామి వారిని సుధా బ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్ దర్శించుకొని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం దేవస్థానం వారు ఎండి పెద్దిరెడ్డి గణేష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు, శ్రీనివాసాచార్యులు, అర్చకులు, హుజూర్‌నగర్ సుధాబ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సురేష్, కోదాడ బ్రాంచ్ మేనేజర్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# దోపిడి రహిత సమాజ నిర్మాణమే అమరవీరులకు అందించే నిజమైన నివాళులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

దేశంలో దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేసిన అమరవీరుల ఆశయాలను సాధించేందుకు ప్రజా ఉద్యమాలను నిర్మించి, దోపిడి రహిత సమాజం కోసం అమరవీరులు కన్న కలలను నిజం చేసేందుకు ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పార్టీ శ్రేణులు, కుమారస్వామి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రజలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గిద్దే కరుణాకర్, ఉప సర్పంచ్ గొప్ప సిద్ధా రెడ్డి, వార్డు సభ్యులు పోతరాజు కృష్ణ, కుటుంబ సభ్యులు ఎరుకల లింగమ్మ, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, కొక్కొండ లింగయ్య, గడ్డ మీది నర్సింహ,



దార్ల దుర్గయ్య, మంత్రి నర్సింలు, వీ.రాజయ్య, దేవరుప్పల బాలయ్య, దానబోయిన మల్లేశం, జేరి పోతుల కరుణాకర్, ప్రవీణ్, జాహింగిర్, శంకర్, రాజు, వెంకటయ్య, బాలకృష్ణ, మహేందర్, సురేష్, యాదగిరి, బాబు తదితరులతో పాటు పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

**ఆలేరు ప్రభాతవార్త:**

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య గెలుపొందిన సందర్భంగా ఆదివారం ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామం, మాటూరు గ్రామంలో దుర్గమ్మ తల్లి సన్నిధిలో బహదూర్ పేట, ఆలేరు బీరప్ప కామరాతి దేవాలయంలో దుర్గమ్మ తల్లిని, పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ముందుగా భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి భక్తి భావం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ



సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు, ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు, మాజీ సర్పంచ్ జెన్నే సిద్ధులు, ముట్టకొండూరు కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షులు ఝాన్సి, వట్టిపల్లి సిద్దిరాజు, వినయ్, బర్మా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డలకు అండగా చామల కిరణ్ రెడ్డి

**ఆలేరు ప్రభాతవార్త:**

ఆలేరు నియోజకవర్గ పేదింటి ఆడ బిడ్డలకు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అండగా ఉంటారన్ని ఆలేరు ఎంపీటీసీ అరె ప్రశాంత్ అన్నారు. ఆదివారం ఆలేరు మండల కేంద్రం శారజీపేట గ్రామంలో కాల జైపాల్ సిన్ ఆఫ్ బర్తులేము వ్యవసాయ రైతు 2018లో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగ, అతని భార్య కూడా చనిపోయినందున, అతనికి ఇద్దరు ఆడపిల్లలు ప్రియాంక, వశిక, వాళ్ల నానమ్మ అగు తేరోజమ్మతో ఉంటు, హాస్టల్‌లో విద్యాభ్యాసం చేస్తుండడంతో ప్రియాంక



వివాహ కోసం టీపీసీసీ ఉపాధ్యక్షులు రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం భోగి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలో గెలుపొందిన లబ్ధిదారులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, కంద్రాజ్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవములోరూ.50వేలు విరాళం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం జరిగిన శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు చమలా కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి గుడికి రూ.50వేలు విరాళం నగతుగా దేవస్థాన చైర్మన్‌కి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, సర్పంచ్ గడిపల్లి శ్రవణ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు రాజాపేట యూత్ అధ్యక్షుడు ఇంజ నరేశ్, రాజాపేట ఓబీసీ అధ్యక్షుడు బొంతసుధాకర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మరెడ్డి, బింగి రమేష్, చల్లురిపోచయ్య, బందెల యాదగిరి, కొన్నే రామచంద్రం, బల్ల యదేశ్, దొంకేన భాస్కర్ కలకుట్ల సంపత్, చల్లురి యాదగిరి బత్తెమ్ బాలరాజు, కలకుట్ల కిషన్, బత్తెమ్ అశోక్, తమ్మలి అశోక్, బత్తెమ్, పారుపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బలమల్లేషం, సింగారం గ్రామశాఖ రాంరెడ్డి,



జల గ్రామశాఖ అధ్యక్షుడు శ్రావణ్, కిరణ్, బత్తెమ్ సాయి, కటకం గణేష్, బల్ల మహేష్, బల్ల హరీష్, లాలయ్య, గోలి, కటకం శివ, చల్లురు భాను పాల్గొన్నారు.

# నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీల అనంతరం విజేతలకు బహుమతుల దాతలు ఆత్మకూర్ సర్పంచ్ జన్నాయికొడే నగేశ్, జన్నాయికొడే యుగెందర్ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం బహుమతుల దాతలను యువజన మండలి సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేష్, రామలింగేశ్వర స్వామి, దేవాలయ మాజీ చైర్మన్ మురారిశెట్టి మల్లేశం, నేతాజీ యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం శంతన్ రాజు, ఎలిమినేటి మురళీకృష్ణ, సభ్యులు తవిటి మురళి, దొంతరబోయిన మురళీకృష్ణ, మొలుగురి కర్ణకర్, ఆరే వెంకటేష్, యాస కిరణ్, ఎలగందుల మహేష్, చిత్తార్ల అనిల్, గుండెగాని కిరణ్, యాస మహేందర్ రెడ్డి, గడ్డం నరేశ్, యాస సుభాష్ రెడ్డి, గడ్డం సతీష్, మాటురి గణేష్, గడ్డం హరీష్, దిగోజు భరత్, నాతి మనోజ్, గట్టు విశాల్, ఫైళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.







# ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అభియాన్ జన జాగరణలో భాగంగా జనవరి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా శ్రీ అయోధ్య రామయ్య అక్షింతలకు ఆదివారం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఇంటింటికి పంపిణీ చేశారు. అయోధ్య రామాలయ ఫోటో, కరపత్రాన్ని కూడా అందజేశారు. జవనరి 22వ తేదీన జరగబోయే శ్రీరాముని విగ్రహ ప్రతిష్టకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, వార్డు సభ్యులు జాగిర్లపురం మల్లయ్య, నాయకులు దాసరి శ్రీశైలం, జూపల్లి గౌరీనాథ్, రాళ్ల బండి సుగ్రీవ చారి, గుంటి బాలకృష్ణ, గుంటి శ్రీను, జూపల్లి బాల నరసింహ, భూమయ్య, సత్తయ్య, బర్మా పెంటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండరు పంపిణీ


**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేటలో ముస్లింలకు ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించగా ఆదివారం రాజాపేటలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గౌట్ లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడ్శెట్టి సురేష్, రాంగళ్ళ శీను, కాకల భరత్, సున్నం బట్టి రాజు, వరిమడ్ల కనకయ్య, రమేష్, గాండ్ల ప్రకాష్, ముస్లింలు గోరెమియ, బాబర్, జానీ, అయ్యాస్, తాబేలు జాంగిర్, ముబరక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గౌటె ఫౌండేషన్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట గ్రామంలో ఆదివారం మరణించిన ఆడెపు సత్యం కుటుంబానికి గౌటే వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి గౌటే పద్మ లక్ష్మణ్ రూ.5వేలు సాయం అందించారు. రాజాపేట సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, ఎర్రగోకుల జస్వంత్, పొట్టబత్తిని వెంకటేష్, నరహరి, ఆడెపు జగన్, ఆడెపు గణేష్, పెద్దోళ్ల ప్రభాకర్, రంగోల్ల శ్రీను, కాకళ్ల ఉపేందర్, ఆడెపు ఉపేందర్, గౌటే అరుణ్, సున్నం బట్టి రాజు, ఎర్ర బాబు, ఎర్రగోకుల సత్తయ్య, యుసిత రమేష్, భద్రయ్య, సకినాల చిరంజీవులు, శేఖర్, శ్రీనివాస్, నరేందర్, చంద్రమౌళి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదా కళ్యాణం



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 14 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్‌లోని అతి పురాతనమైన శ్రీవేణుగోపాల దేవాలయంలో ఆదివారం గోదా కళ్యాణం వైభవం గా జరిగింది. ప్రాతఃకాలార్చన, భక్తుల గోత్ర నామాలు, విష్ణుసహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేశారు. మహిళలు తిరుప్పావై సేవాకాలాన్ని శ్రావ్యంగా గానం చేశారు. అనంతరం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని గోదాదేవిని శ్రీసీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామిని మండపంలో వేంచేశారు. దేవాలయంలో కళ్యాణోత్సవానికి ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేశారు. పూలు, మామిడి కొమ్మలతో, అరటి ఆకులతో అందంగా అలంకరించిన మండపంపై వేంచేసి అర్చకులు కళ్యాణ క్రతువును వేదోక్తంగా నిర్వహించారు. పాదప్రక్షాళన, కంకణధారణ, యజ్ఞోపవేతధారణ, గూడ జీలకర్ర స్వామివారికి అలంకరింపజేశారు. మహాసంకల్పం, చూర్ణిక, లగ్నాష్టకాలను వేదపండితులు పఠించారు. మంగళసూత్రానికి షోడశ ఉపచారాలు జరిపి మాంగల్యధారణ జరిపించారు. నాదస్వర కీర్తనలు, మంగళహారతులు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. అర్చకులు పూలమాలలతో చేసిన నృత్యం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులుశ్రీనివాసాచార్యు, అర్చకులు నరసింహాచార్యులు, భాస్కరాచార్యులు, తరుణాచార్యులు, కృష్ణ మోహన్, వంశీ, భక్తులు కె.వి.ఎన్.మూర్తి, కోట సూర్యప్రకాశరావు, గుండా రమేష్, నందయ్య, అశోక్, భిక్షం, మహిళలు భారతమ్మ, వంకాయల పద్మ, స్వాతి, ప్రసూన, కృష్ణప్రియ, విమల తదితరులు పాల్గొన్నారు.




# నిత్యం వ్యాయామంతో మెరుగైన ఆరోగ్యం

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 14 ప్రభాతవార్త**



నిత్యం శారీరక వ్యాయామం చేయడం వల్ల మంచి మెరుగైన ఆరోగ్యం సొంతం అవుతుందని అందుకే అందరు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సిఐ రామ లింగారెడ్డి అన్నారు. పట్టణంలో బ్యాడ్మింటన్ క్లబ్ హుజూర్‌నగర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. యువత ఉదయం వేళల్లో ఏదైనా క్రీడల్లో పాల్గొని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సంపత్, కిశోర్, సురేష్, రవి, వంశీ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీగోదా సమేత రంగనాధస్వామి కళ్యాణం దృశ్యం

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 14 ప్రభాతవార్త**

బూరుగడ్డ గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా 29వరోజు భోగిపండుగ సందర్భంగా ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, ఆ రాధన, శ్రీవేణుగోపాలస్వామి గోదాదేవి అమ్మవారికి అభిషేకం, తదనంతరం బాలభోగం, మంగళశాసనం, తదుపరి ఉదయం 11గంలకు శ్రీగోదా సమేత రంగనాధ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. తదనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి .లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు గువ్వల కిష్టయ్య, ఆకుల గురవయ్య, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై శ్రీనివాసాచార్యులు, ముడుంబై శేషాచార్యులు, ముడుంబై మధుసూదనాచార్యులు, లక్ష్మినాధాచార్యులు, వినోద్‌కుమారాచార్యులు, పరవాస్తు శ్రీనివాసాచార్యులు, హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ దంపతులు, దేశ్‌ముఖ్ అరుణ్‌కుమార్ దంపతులు, పులిపాటి వెంకటేశ్వర్లు దంపతులు, చీకూరి లింగయ్య దంపతులు, గూడెపు ఉపేందర్ దంపతులు, ములుగు రాజశేఖర్ దంపతులు, కొత్తూరు సతీష్‌కుమార్ దంపతులు, కోల నాగేశ్వరరావు,



పెద్దిరెడ్డి గణేష్, మురళి, మంత్రిప్రగడ గిరిజాకు మారి, రాగం లింగయ్య, యరగాని పూర్ణ, మాడుగుల కనకయ్య, గువ్వల అయోధ్య, నందిగామ రాములు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు, భక్తురాళ్లు పాల్గొన్నారు.

# గడపగడపకు శ్రీరాముడి అక్షింతలు

**పెద్దఅడిశర్లపల్లి,జనవరి13,ప్రభాతవార్త:**



మండలంలోని అన్ని గ్రామాలలో అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతలను గ్రామాల్లోని శ్రీ రామభక్తులు, పెద్దలు, ప్రజాప్రతి నిధులు,యువకులు, సంయుక్తంగా ప్రచార యాత్రతో ఇంటిం టికి తిరిగి పంపిణీ చేస్తున్నారు,ఆదివారం నాడు బోగి పండుగ పర్వదిన సందర్భంగా కూడా మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి అక్షింతలు పంపిణి చేసినారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అయోధ్య రాముని నూతన మందిరం ఈ నెల 22న అంగరంగ వైభవంగా కొనసాగుతున్న తరుణంలో శ్రీ రాముని అక్షింతలను,కరపత్రాలను మండల కేంద్రంలోని ప్రతి ఇంటికి పంపిణి చేయడం మా అదృష్టమని అన్నారు, గ్రామంలోని ప్రజలందరు అక్షింతలు తీసుకొని తమ ఇంట్లో దేవాలయంలో ఉంచి అయోధ్యలో శ్రీ రాముని నూతన విగ్రహ ప్రాన:ప్రతిష్ట అయిన త్వరాత తలపైన వేసుకోవాలని వారు తెలిపారు.ప్రతి గ్రామంలోని దేవాలయ ప్రాంగణంలో అక్షింతలు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో తేర మణిపాల్‌రెడ్డి,ఘనపురం శంకర్,పాల్వాయి రంగారెడ్డి,గోర్ల శ్రీనివాస్, బోల్లిగోర్ల కొండల్,గోర్ల వెంకటయ య్య,అంజయ్య,రామచెంద్రం,శ్రీనివాస్‌రెడ్డి,రమేష్,సాయిలు,ఆంజనేయులు,రవి తదితరులు పాల్గొన్నారు.

# 4వ వార్డులో భోగి, సంక్రాంతి వేడుకలు

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 14 ప్రభాతవార్త**

మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించుకునే సంక్రాంతి వేడుకలలో భాగంగా ఆదివారం భోగి సందర్భంగా 4వ వార్డులో భోగి మంటలువేసి మహిళలు, పురుషులు కలిసి కోలాటం ఆడుతూ పాడుతూ భోగి మంటల చుట్టూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ భోగివెలుగులు మీ ఇంట ప్రకాశించి కమ్ముకున్న చీకట్లను పారద్రోలాలని ముక్కంటి చల్లనిచూపుతో అందరి కుటుంబాలు పాడి పంటలతో నిత్య సంతోషాలతో ఆయురో గ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల సైదిరెడ్డి, పొలిశెట్టి లక్ష్మినరసింహారావు, పొలిశెట్టి జనార్ధన్, మంచికంటి పుల్లయ్య, పులిచింతల ప్రభాకర్‌రెడ్డి, పురుషోత్తం, ఒరుగంటి సందీప్, జుట్టుకొండ సత్యనారాయణ, మట్టపల్లి లక్ష్మినారాయణ, గర్రె శ్రీనివాస్, జగదాదిత్య, మైనేని రామారావు, కామిశెట్టి శేఖర్,



బెల్లంకొండ సైదులు, మంచికంటి రమేష్, రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి, పద్మ, శ్రీకళ, ధనలక్ష్మి, శాలిని,రజిత, వర్షిణి, మానస, శోభ, హైమారాణి, శ్రీకళ, నీహారిక, వైష్ణవి, చందన, శ్రీదేవి, కవిత, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

## పోటెత్తిన భక్తులుఅన్న వితరణ

**త్రిపురారం,14జనవరి,ప్రభాతవార్త:**

ధనుర్మాసం ముగింపు సందర్భంగా మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్థానిక ఆర్యవై శ్యసంఘం, దేవస్థాన కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గోదాదేవి కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా, కన్నుల పండుగగా, శోభాయమానంగా నిర్వ హిం చారు .ధనుర్మాస ఆరంభంలో ఉత్తర ద్వార ప్రవేశం ద్వారా స్వామివారు భక్తులకు అభయప్రసాదం చేశారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ధనుర్మాస మహోత్సవ వేడుకల తుది అంకంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణం వేదపండితులు చెరకుపల్లి కిరణ్‌కుమారాచార్యుల పర్యవేక్షణలో ఆధ్యంతం భక్తి శ్రద్ధలతో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మర్ల



చంద్రారెడ్డి-సుశీల దంపతులతో పాటు పలు జంటలు కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేదపండితులు సాంప్రదాయబద్దంగా సనాతన హిందూ ధర్మాన్ని,గోదాదేవి కళ్యాణ ప్రాశిష్ట్యాన్ని వివరిస్తూ వందలాదిమంది భక్తుల కోలాహాలం మధ్య కళ్యాణ తంతును నిర్వహించారు.భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి తీర్థప్రసాదాలు స్వీక రించా రు.గోదాదేవి కళ్యాణాన్ని పురస్కరించుకుని దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా ,శోభాయమానంగా అలంకరించారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు మహా న్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పరిసర గ్రామాలనుండి వందలాదిమంది భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటి , ఆర్యవైశ్య సంఘం సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి వేడుకలు

**చండూరు,14జనవరి,ప్రభాతవార్త:**



చండూరు పట్టణ కేంద్రంలో భోగి పర్వదిన వేడుకలను ఆదివారం అత్యంత ఘనంగా ప్రజలు నిర్వహించుకున్నారు. భగత్ నగర్‌లో చిన్నారులు మహిళలు భోగిమంటలు వేసి ఉత్సాహంగా గడిపారు. ఇండ్లముందర మహిళలు వేసిన రంగురంగుల రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలలో బొమ్మరగోని సైదులు, ఏకాలపు జగదీష్,గంట శివశంకర్, కొరివి కిరణ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కొంపెల్లిలో శ్రీరాముని అక్షింతల పంపిణీ



**తిరుమలగిరి సాగర్, జనవరి 14, ప్రభాతవార్త:**

మండలంలోని కొంపెల్లి గ్రామంలో శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీరామమందిరం ట్రస్టు వారి అధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల చిరకాల కోరిక హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముడి జన్మభూమి అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి భక్తుల సహకారంతోనే నిర్మాణం జరుగుతుందన్నారు. అయోధ్యలోని భవ్య రామమందిరం ఈ నెల 22న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి గ్రామానికి శ్రీబాల రాముని యొక్క స్వర్ణ అక్షింతలను, శ్రీరాముని చిత్ర పటాన్ని ప్రతి గ్రామానికి గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందించాలనే సంకల్పంతో అక్షింతలను చిత్ర పటాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పురవీధుల్లో శ్రీరాముని అక్షింతలను ఊరేగిస్తూ ఇంటి ఇంటికి అందజేశారు. రామమందిరం ప్రారంభం నాడు ప్రతి ఇంట్లో 5 దీపాలు వెలిగించి ఈ అక్షింతలను మీ కుటుంబ సభ్యులపైన చల్లుకోవాలని, అ శ్రీరాముని ఆశీస్సులు పొందాలన్న ఉద్దేశంతోనే నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కాంసాని శ్రీనివాసరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ కుంచకూరి రాజయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు మెండె అనిల్‌కుమార్, జినకల యాదయ్య, వేశ్యాల ఏడుకొండల్, కాకునూరి శ్రీనివాసరెడ్డి, కోడుమూరు నారాయణరెడ్డి, మెండె భిక్షమయ్య, రవి, సైదయ్య, మణికంఠ, సంతోష్‌కుమార్ ఉన్నారు.

## గడ్డివాము దగ్ధం రూ. 30 వేల నష్టం



**తిరుమలగిరి సాగర్, జనవరి 14, ప్రభాతవార్త:**

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలో మారేపల్లి పార్వతమ్మ గడ్డివాము దగ్దమైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. కుటుంబ జీవన భృతి కొరకు రెండు పాడి గేదెలు, ఒక దూడను సాకుతూ జీవనం సాగిస్తుంది. ఈ గేదెలకు పశుగ్రాసం కొరకు 200 గడ్డికట్టలు, కిరాయితో కలుపుకొని మొత్తం 30 వేల రూపాయలు ఖర్చు పెట్టి పశుగ్రాసం కొనుగోలు చేసింది. ఆదివారం మధ్యాహ్న సమయంలో అకస్మాత్తుగా ఇంటి ముందు ఉన్న గడ్డికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బీడికాల్చి వేశారు. దీంతో గడ్డికి అంటుకొని కాలిపోతుండడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. వెంటనే ఫైర్‌సిబ్బంది వచ్చి మంటలను అర్పారు. నిరుపేద కుటుంబానికి చెందిన పార్వతమ్మకు ప్రభుత్వం రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆమె కోరారు. మంటలను అర్పిన వారిలో నాగుల్‌మీరా, కోటేశ్వర్‌రావు, రామ్‌రెడ్డి, హుస్సేన్, స్థానిక యువకులు ఉన్నారు.




## ఘనంగా శ్రీఅంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**తిరుమలగిరి సాగర్, జనవరి 14, ప్రభాతవార్త:**



మండలంలోని నాయకునితండాలో శ్రీ అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మూడవ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకునితండా గ్రామ పెద్దలు, హమాలీ సంఘం సహాయ సహకారాలతో ఘనంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేరావత్ కొండ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మేరావత్ బిచ్చాలు, మేరావత్ హాతీరాం, మేరావత్ స్వామి, మేరావత్ దేవుజ, సపావత్ మధు, మేరావత్ మోతి, మేరావత్ రవి, పాండు, రమేష్, గోపులు, ముని, మంగ్యా, శంకర్, రంగా, తులస్య, లచ్చు, రాజా, నాగ, రమేష్ తదితరులు ఉన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు నిలయం

### తె.వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

**మోతె,14జనవరి,ప్రభాతవార్త:**



తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నం సంక్రాంతి ముగ్గులు అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కీర్తిశేషులు ఒగ్గు లింగయ్య,వెంకటమ్మల జ్ఞాపకార్థం భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయనడానికి ముగ్గుల పోటీలు దోహదపడతాయని అన్నారు.మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. క్రీడలు మానసిక , శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మాజీ జిల్లా అధ్యక్షురాలు జంపాల స్వరాజ్యం, భగత్‌సింగ్ యువజన సంఘం అధ్యక్షులు బూడిద లింగయ్య, ప్రధాన కార్యదర్శి కిన్నెర పోతయ్య, యూత్ సభ్యులు కొమ్ము క్రాంతి కుమార్, బూడిద సైదులు,భయ్యా సైదులు, పాలకూరి సంతోష్, ఒగునగ సైదులు, మేకల శ్రీహరి, బూడిద అమిత్, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా గాలిపటాలు పంపిణీ

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేటలో సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా ఆదివారం స్వాతి చికెన్ సెంటర్ నమిలే కేదారి నరేష్ ఆధ్వర్యంలో గాలిపటాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో యువకులు నమిలే నరేష్, అవినాష్, ప్రశాంత్, నాని, ప్రవీణ్, కరుణాకర్, మహేష్, విజయ్, భాను, గణేష్, ఈశ్వర్, రాజు, రాజేష్, భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గోదాదేవి కళ్యాణం

**నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నడిగూడెం, చెట్టుపక్కల గ్రామాల్లో గోదాదేవి కళ్యాణ వేడుకలు ఆదివారం ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ధనుర్మాస వేడుకలు గోదాదేవి కళ్యాణంతో ముగిశాయి. స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయంతో పాటు రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కళ్యాణం ప్రాధాన్యతను భక్తులకు తెలియజేశారు. అమ్మవారికి పండ్లు నైవేద్యంగా సమర్పించారు. మంగళహారతులను సమర్పించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## గ్రామీణ క్రీడలు యువతకు స్ఫూర్తిదాయకం

### ..సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

**నూతనకల్14జనవరి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రామీణ క్రీడలను సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఎక్కువగా ఆసక్తి కనబరిచి పట్టుదలతో ఆడాలని పిలుపునిచ్చారు.దేశంలో క్రీడా రంగానికి తక్కువ నిధులను కేటాయిస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలు మత సామరస్యానికి పాటు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.యాదగిరిరావు, మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, ఎస్‌డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాయకులు బత్తుల సుధాకర్, ట్రాఫిక్ సిఐ అంజపెల్లి నాగమల్లు, గ్రామ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.క్రీడలకు ముందుగా గ్రామ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ పులుసు శ్రావణ్‌కుమార్, డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ వెంకన్నలు ఆవిష్కరించారు.కార్యక్రమంలో గ్రామ యువకులు, ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపురంలో బీర్ల బ్రదర్స్‌కు ఘన స్వాగతం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల రఘునాధపురం గ్రామంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగిన కళ్యాణోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అతని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్ బ్రదర్స్‌కు ఘనంగా స్వాగతం పలికారు. రఘునాధపురం గ్రామంలో జరిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీర్ల శంకర్ రఘునాధపురం సర్పంచ్ గాద్దపల్లి శ్రవణ్, రఘునాధపురం ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ చింత గింజ రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, బొద్దుల వెంకటేశం, బల్లయాదేశ, వల్లకాటి బాబురావు, చింతపండు శ్రీనివాసు, చింతపండు శ్రీధర్, బింగి రమేష, సామల భాస్కర్, చిన్న పోశయ్య, దొంకన భాస్కరులు పాల్గొన్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య ప్రసాదాలు స్వీకరించి ముందుగా అర్చక స్వాములు వారి పూర్ణకుంభంతోని స్వాగతం పలికారు.

# సాయి సన్నిధిలో చిరుధాన్యలపై అవగాహన సదస్సు



**చింతపల్లి ప్రభాతవార్త:**
చింతపల్లి మండల కేంద్రంలో మరో షిరిడీగా పిలువబడుతున్న శ్రీ సాయి సన్నిధి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో ఆదివారం చిరుధాన్యలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పద్మశ్రీ ఖాదర్ వలి హాజరైయ్యారు. ఆలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి, సాయి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లోపతి వైద్యులు యాంటీ బయోటిక్ మందులు ఇచ్చినన్నాళ్లు ఇస్తారు. అవి పనిచేయకపోతే, స్టెరాయిడ్స్ ఇస్తారు. అనారోగ్యం పెరుగుతుందే గాని, తగ్గదు. ఇది పరిష్కారం కాదు. మీకు దగ్గర్లోని హోమియో వైద్యుడ్ని సంప్రదించి, హోమియో/ ఆయుర్వేద మందులు వాడండి. జంతువుల పాలు తాగటం వెనువెంటనే ఆపెయ్యాలి. పాలు కలిపి తాగే టీ, కాఫీ, బూస్ట్, హార్లిక్స్, అన్ని ఆపెయ్యాలి. పెరుగు, మజ్జిగ తీసుకోవచ్చు. తిరిగి ఆరోగ్యం పొందడానికి ఇదే ముఖ్యం అన్నారు. జంతువుల పాల వల్ల మీ దేహంలో హార్మోన్ అసమతుల్యత వస్తున్నదన్నారు. రోజువారీగా ప్రధాన ఆహారంగా చిరుధాన్యాలను తినండి, కొర్రలు, అండుకొర్రలు, సామలు, ఊదలు, అరికెలను రోజుకు ఒకటి చొప్పున తినండి. రోజులో ఉదయం, మధ్యాహ్నాం, రాత్రి పూటలు కూడా ఒకే రకం చిరుధాన్యాన్ని తినండి. ఔషధ గుణాలతో అనారోగ్యాన్ని పారదోలి, పూర్తి ఆరోగ్యాన్ని అందించడం ఐదు రకాల సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆపన్నహస్తం

**నకిరేకల్, జనవరి 14, ప్రభాతవార్త**



కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న స్నేహితురాలికి మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. నకిరేకల్ మండలం చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు.ఇదే బ్యాచ్‌కు చెందిన దుస్స పరమేశ్వరికి 20 ఏళ్ల క్రితం నకిరేకల్ లోని పన్నాలగూడెం గ్రామానికి చెందిన ముషం భద్రయ్యతో వివాహ మైంది. వారికి ఒక కుమార్తె జన్మించింది. కాగా ఐదేళ్ల క్రితం పరమేశ్వరి భర్త భద్రయ్య మృతి చెందారు. దీంతో అప్పటి నుంచి పరమేశ్వరి తన కుమార్తెతోపాటు వచ్చి తన తల్లి భారతమ్మతో ఉంటుంది. భారతమ్మకు వృద్ధాప్యం మీద పడడంతో ప్రస్తుతం పరమేశ్వరి మాత్రమే టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆమెకు దివ్యాంగురాలైన సోదరి ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న పరమేశ్వరి స్నేహితులు ఆదివారం ఆమె నివాసానికి చేరుకున్నారు. ఆమెకు మానసికంగా ధైర్యం చెప్పి ఆపన్నహస్తం అందించారు. రూ. 28,500/- ఆర్థికసాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో అల్లి సైదులు, కోట్ల సాగర్, జిల్లా కరుణాకర్, ఎం.రమాదేవి, ఎన్.స్వప్న, సునీత, సొల్లేటి ఉపేంద్రాచారి, గొడ్డెటి పురుషోత్తం, గంజి శంకర్, సీహెచ్.సైదులు, తవిడబోయిన సైదులు, గుండాల వెంకన్న, వడ్డెబోయిన సైదులు, శైలజారాణి, గాదె శ్రీను, కే. వెంకన్న, పిల్లి సోమయ్య, వేణుమాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు శ్రీరాముడి అక్షింతలు



**పెద్దఅడిశర్లపల్లి,జనవరి14,ప్రభాతవార్త:**
మండలంలోని అన్ని గ్రామాలలో అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతలను గ్రామాల్లోని శ్రీ రామభక్తులు, పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు, సంయుక్తంగా ప్రచార యాత్రతో ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్నారు, ఆదివారం నాడు బోగి పండుగ పర్వదిన సందర్భంగా కూడా మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి అక్షింతలు పంపిణి చేసినారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అయోధ్య రాముని నూతన మందిరం ఈ నెల 22న అంగరంగ వైభవంగా కొనసాగుతున్న తరుణంలో శ్రీ రాముని అక్షింతలను, కరపత్రాలను మండల కేంద్రంలోని ప్రతి ఇంటికి పంపిణి చేయడం మా అదృష్టమని అన్నారు, గ్రామంలోని ప్రజలందరు అక్షింతలు తీసుకొని తమ ఇంట్లో దేవాలయంలో ఉంచి అయోధ్యలో శ్రీ రాముని నూతన విగ్రహ ప్రాన:ప్రతిష్ట అయిన త్వరాత తలపైన వేసుకోవాలని వారు తెలిపారు. ప్రతి గ్రామంలోని దేవాలయ ప్రాంగణంలో అక్షింతలు అందు బాటలో ఉన్నాయని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో తేర మణిపాల్‌రెడ్డి, ఘనపురం శంకర్, పాల్వాయి రంగారెడ్డి, గోర్ల శ్రీనివాస్, బోల్లిగోర్ల కొండల్, గోర్ల వెంకటయ్య, అంజయ్య, రామచెంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, సాయిలు, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, జనవరి 14,ప్రభాతవార్త**



భోగి పండు సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయంలో భోగి మంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశంపుష్ప దంపతులతో పాటు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం కుటుంబసభ్యులతో కలిసి గంగిరెద్దులకు పాదపూజ చేసి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ పేరు, పేరునా భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ

**బీబీనగర్, జనవరి 14 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో బోగి పర్వదినం రోజున ఆదివారం అయోద్య రామయ్య అక్షింతలను గ్రామంలో ఊరేగింపును నిర్వహించారు. అనంతరం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి అరిగె పోచయ్య, పురోహితుడు నేరేళ్లపల్లి సురేష్ తదితరులున్నారు.

## కన్నుల పండువగా

# శ్రీగోదారంగనాయక స్వామి కల్యాణం

**కట్టంగూర్, జనవరి 14, ప్రభాతవార్త**



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం గోద రంగనాయస్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. వేదపండితులు రామడుగు శ్రీనివాస్‌శర్మల ఆధ్వర్యంలో మండలకేంద్రమైన కట్టంగూర్ లోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో శ్రీగోదాదేవి శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళహారతి, తదుపరి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు ఇల్లెందుల గోపీనాథ్, కోమటి భాస్కర్, గుండు వెంకన్న, రెడ్డిపల్లి సైదులు, ఓరుగంటి రమేష్, కడవేరు కృష్ణవేణి, ఇల్లెందుల కృష్ణమూర్తి, ఇల్లెందుల రాంమూర్తి, మీలా వేణు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**బీబీనగర్, జనవరి 14 ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగ సందర్భంగా బ్రాహ్మణపల్లిలో ఆదివారం సుర్కంటి హరిప్రసాద్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపర్చి చక్కటి ముగ్గులు వేసిన మహిళలను ఆయన అభినందించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్య క్రమంలో నారోత్తంరెడ్డి, ఆముదాల రాజేందర్‌గౌడ్, అమరేందర్‌గౌడ్, సారా భాను కుమార్, సుర్కంటి లింగారెడ్డి, దామోదర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బ్రహ్మాచారి, మురలి, వెంకటేశం, సంతోష్, గ్రామ మహిళలు తదితరులున్నారు.

# ఘనంగా బోగి మంటలు

**చౌటుప్పల్, జనవరి 14 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఆదివారం బోగి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, ఆడ పడుచులు ఉదయాన్నే లేని బోగి మంటలు వేసుకున్నారు. ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులతో బొబ బ్బొమ్మలు పెట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మార్నింగ్ వాకింగ్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన బోగి వేడుకల్లో బోగి మంటలు వేసుకుని వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మార్నింగ్ వాకింగ్ కమిటీ అధ్యక్షులు వెల్తురి జంగయ్య, కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, ఊడుగు రమేష్‌గౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, కాసుల వెంకటేశం, చింతల తిరుమల్‌రెడ్డి, ఉష్కాగుల వెంకటేశం, పొట్ట ప్రవీణ్, జటంగి రాజు, జటంగి రవి, బొంగు రమేష్, జక్కర్తి శేఖర్, నగేష్, టంగుటూరి బ్రహ్మయ్య, ఉష్కాగుల శ్రీశైలం, బత్తుల శంకర్, కాసుల లక్ష్మయ్య, బత్తుల సారధి, బత్తుల వికాస్‌గౌడ్, దాచెపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాలు గెలుస్తాం



## మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**మేళ్లచెరువు జనవరి 14 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం జరిగిన సమావేశంలో భారీనీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ 14 పార్లమెంట్ స్థానాలు గెలుస్తుందని అన్నారు. గత 30 సంవత్సరాలనుండి హుజూర్‌నగర్- కోదాడ నియోజకవర్గాలను భారీస్థాయిలో అభివృద్ధి చేశానని, ఇంకా అన్ని విధాలుగా అభివృద్ధిచేసి ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పరి శ్రమలను ప్రోత్సహిస్తామని, ఇక్కడ ఇండస్ట్రీయల్‌పార్క్‌ను ఏర్పాటు చేస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని, లిఫ్ట్ఇరిగేషన్ల పథకాలన్నీ మరమ్మతులు చేయిస్తామని, చెరువులను అభివృద్ధి చేస్తామని, మేళ్లచెరువు మహా శివరాత్రి తిరునాళ్ల జాతరను గొప్పగా జరిపిస్తామని, ధాన్యం సేకరణ పెంచుతామని అన్నారు. అయోధ్య రామాలయం నిర్మాణం పూర్తికాకుండానే ప్రాణ ప్రతిష్ట చేయడం మంచిదికాదని ప్రముఖ పీఠాధిపతులే తీవ్రబాధను వ్యక్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామాలయం పూర్తిస్థాయిలో నిర్మాణ కార్యక్రమాలు జరిగిన తర్వాత తాను అయోధ్య రామాలయంను దర్శిస్తానని అన్నారు. రేషన్ బియ్యం ఎవరు అమ్మవద్దని, ఎవరు కొనవద్దని గట్టిగా చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం రూ.6లక్షల 70వేల కోట్ల అప్పులు తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఘోరంగా అప్పులపాలు చేసిందని, అన్నిశాఖలు భారీగా అప్పులపాలై ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మేళ్లచెరువు గ్రామపంచాయితీలో సుమారు రూ.2కోట్ల అవినీతి అక్రమాలు జరిగాయని, మఠంపల్లి గ్రామ పంచాయితీలో సుమారు రూ.70లక్షలు అవినీతి అక్రమాలు జరిగాయని ప్రాధమిక విచారణలో అధికారులద్వారా తెలిసిందని అన్నారు. ఈ సమావేశంలో పోశం వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, వీరారెడ్డి, కొట్టె సైదేశ్వరరావు, చాగంరెడ్డి గోవిందరెడ్డి, శెట్టి రామచంద్రరావు, కాకునూరు భాస్కరరెడ్డి, ఇరిగెల రామకృష్ణారెడ్డి, సాముల, ముడెం శ్రీనివాసరెడ్డి, బండారుపల్లి రామకృష్ణ, కందుల సురేష్‌చౌదరి, నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

**రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి**

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

తమ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి పండుగ సంక్రాంతి కనుక రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చాక ప్రజాభవన్ ద్వారా ప్రజాపాలన నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వంద రోజులలో అన్ని పథకాలను అమలు చేస్తామన్నారు. పండుగ సందర్భంగా పేదింటి ఆడబిడ్డలు బస్సుల్లో ఫ్రీ సౌకర్యం ద్వారా సొంత గ్రామాలకు వెళ్లారని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో 30లక్షల మంది మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న ఘనత మా రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీతోపాటు ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు సబ్సిడీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామసభలలోనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో రూ.10కోట్లతో హాస్టల్ నిర్మాణం, నల్లగొండ,ముషంపల్లి, కన్నేకల్ మీదుగా తిప్పర్తి వెళ్లేలా 100 కోట్ల రోడ్డుపనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. గుండ్లపల్లి నుండి రేగట్ట వరకు 30 కోట్లతో డబుల్ రోడ్డు పనులు ప్రారంభం, ధర్వేశిపురం వయా దోరేపల్లి, పగిడిమర్రి వరకు రోడ్డు పనులు 34 కోట్లతో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గాలను అందరూ ఆశ్చర్యపడే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ పాయింట్ ప్రాజెక్టుపై ఎంక్వాయిరీ వేయడం జరిగిందన్నారు. నల్లగొండలో డ్రైనేజీ, మిగిలిపోయిన రోడ్లు, ఇటీవల మున్సిపాలిటీలో విలీనం చేసిన చర్లపల్లి, మర్రిగూడెం, అర్జాల బావి లో అన్ని పనులు చేయిస్తామని ఆయన వివరించారు.ఈ సమావేశంలో ఇన్చార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, వంగూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.



# సంక్రాంతి వేడుకలకు కేరాఫ్ జానకిపురం

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో వేడుకలు**

**ముగ్గుల పోటీలు, పురుషుల కబడ్డీ, తాడు లాగుడు, కోలాటం, చెస్, క్యారం**

**రాత్రిపూట సాంస్కృతిక డ్యాన్స్ కార్యక్రమాలు, బహుమతులు ప్రధానం**

**పల్లె సంస్కృతి కళ్ళకు కట్టినట్లు వేడుకలు**

**గ్రామమంతా ఏకతాటిపైకి వచ్చి సంబరాలు**

**సంక్రాంతి వేడుకలు చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీగా హాజరు**

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

సంక్రాంతి సంబరాలు అంటే చాలా మందిలో ఆంధ్ర ప్రాంతాల్లో బాగా జరుగుతుందన్న ఆలోచన వస్తుంది. కానీ గ్రామస్తులందరూ ఏకతాటిపైకి వస్తే సంక్రాంతి సంబరాలు అంబరాలు అంటుతాయని యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని మారుమూల గ్రామం జానకీపురం నిరూపిస్తోంది. గ్రామంలో ఉన్న యువజన, కుల సంఘాలు, చిన్ననాటి స్నేహితులు, మృతి చెందిన కుటుంబ సభ్యుల స్మారకంగా ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. సంక్రాంతి వేడుకలకు గ్రామానికి చెందిన ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తప్పకుండా సంక్రాంతికి ఇళ్లకు చేరుకుంటారు. ఆడపడుచుల రాకలతో గ్రామమంతా సందడిగా మారుతుంది. జానకీపురంలో జన జాతర సాగుతోంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా చిన్ననాటి స్నేహితుల ఆధ్వర్యంలో గ్రామంలో పురుషులకు కబడ్డీ, మహిళలకు ముగ్గుల పోటీలు, తాడు లాగుడు, చెస్, క్యారం, కోలాటం వంటి పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తున్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేస్తూ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపుతూనే వారిలోని నైపుణ్యాలను వెలికితీస్తున్నారు. సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకోవడం ఈ గ్రామానికి ఆనవాయితీగా వస్తోంది. మారుతున్న నేటి సమాజంలో ఒకరికొనకరు కలిసి పలకరించుకునే తీరికలేని రోజుల్లో ఇలాంటి వేడుకలు అటు పండుగల ప్రాముఖ్యతను తెలుపుతూనే ప్రజల్లో జోష్ నింపుతుంది. రాత్రి వేళ గ్రామమంతా అంగరంగ వైభవంగా ఆనందోత్సాహాలతో నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వేడుకలు చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా హాజరవుతున్నారు. అక్కడకు వచ్చిన చూపరులు నిర్వాహకులను ప్రశంసిస్తున్నారు. జానకీపురం గ్రామం పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది.





# రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, జనవరి 14, ప్రభాతవార్త:**



సాంస్కృతిక, సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పాడి పంటలతో రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి జీవితాలలో వెలుగును నింపే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# డివిజన్‌స్థాయి వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేత



**కొండమల్లేపల్లి 14 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన డివిజన్‌స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. డివిజన్ స్థాయి వాలీబాల్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి గెలుపొందిన నసర్లపల్లి శివ టీంకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి షీల్డుతో పాటు రూ.15 వేల నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి గెలుపొందిన కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన ప్రభు టీంకు కాంగ్రెస్ యువ నాయకుడు బూడిద మల్లేష్ యాదవ్ షీల్డుతో పాటు రూ.12 వేల నగదును అందజేశారు. తృతీయ బహుమతి గెలుపొందిన కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నదీమ్ టీంకు చెన్నారం మాజీ ఎంపిటిసి రమావత్ లాలునాయక్ షీల్డుతో పాటు రూ.8 వేల నగదును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు యువత మధ్య ఐక్యత ఏర్పడుతుందని అన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పొంది జిల్లా, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలలో నైపుణ్యం ప్రదర్శించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు తోటపల్లి వెంకటయ్య, కొర్ర నాగరాజు, శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు నల్ల నర్సింహా, ఖదీర్, సేవానాయక్, వెంకటయ్య, తిరుపతి, అంపైర్లు జానీ, శ్యామ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాసానికి ముహూర్తం ఖరారు

**నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త**

నడిగూడెం సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్‌పై అవిశ్వాస తీర్మానానికి ముహూర్తం ఖరారైంది. 2023, డిసెంబర్ 27న పలువురు డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానానికై జిల్లా సహకార అధికారికి వినతిపత్రం అందజేశారు. పరిశీలించిన జిల్లా సహకార అధికారి ఈ నెల 20న ఉదయం 11:30 గంటలకు నడిగూడెం వ్యవసాయ సహకార పరపతి సంఘంలో అవిశ్వాస తీర్మానం నిర్వహించేందుకు సమావేశం ఏర్పాటు చేస్తూ డైరెక్టర్లకు నోటీసులు జారీ చేశారు. డైరెక్టర్లంతా అవిశ్వాస తీర్మాన సమావేశానికి హాజరు కావాలని డీసీవో ఎన్. శ్రీధర్ నోటీసులో పేర్కొన్నారు. సహకార పరపతి సంఘంలో పలు అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ పలువురు డైరెక్టర్లు డీసీవోకు విన్నవించిన సంగతి తెలిసిందే.